

ఆందోళనను అధిగమించడానికి నాలుగు మార్గాలు ఉన్నాయి. మొదటి మార్గం ఏమిటంటే, ఈ ఆందోళన మీకు మొదటిసారి కలగలేదని గుర్తించడం. గతంలో కూడా మీకు ఇలాంటి అనుభవాలు ఎదురై ఉంటాయి. వెనక్కి తిరిగి చూస్తే, అప్పట్లో మీరు ఎందుకు అంతగా ఆందోళన చెందారో అని మీకే చాలా తెలివితక్కువగా అనిపిస్తుంది! కాబట్టి, మీ గత అనుభవాలను గమనిస్తే, ప్రస్తుతం మీరు అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మీకు ఒక గొప్ప పాఠం లభిస్తుంది. రెండవది, ప్రతిదీ మారుతూ ఉంటుందని గ్రహించడం. ఈ పరిస్థితి కూడా మారుతుంది; ఇది ఎప్పటికీ మీతోనే ఉండదు. మూడవది, మీలో ఉన్న ధైర్యాన్ని మేల్కొల్పడం. “అవును, నేను దీన్ని ఎదుర్కోగలను! ఏమైతేనేం?” అని అనుకోండి. మీలోని ధైర్యాన్ని మేల్కొల్పినప్పుడు, ఆందోళన మాయమైపోతుంది. కోపం తెచ్చుకోగల సామర్థ్యం ఉన్న ఎవరికైనా ధైర్యాన్ని కూడా ప్రదర్శించే శక్తి ఉంటుంది; ఎందుకంటే కోపం అనేది ధైర్యానికి ఒక ప్రతిబింబమే. నాలుగవది, విశ్వ చైతన్యం అనే ఒక గొప్ప శక్తి ఉందని తెలుసుకోవడం. మీరు దీన్ని దేవుడు, పరమాత్మ లేదా దైవత్వం అని పిలవవచ్చు. ఈ విశ్వం మొత్తాన్ని నడిపిస్తున్న ఒక మహా శక్తి ఉంది; ఆ శక్తి మీకు తోడుగా ఉండి, మీకు మార్గనిర్దేశం చేస్తుంది.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 350 | గురువారం | 22 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5

# అమరులకు అండగా



## పోలీస్ శాఖలో ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

## ఫ్రెండ్లీ పోలీసింగ్ నేరస్తులకు కాదు

**చట్టాన్ని ఎదిరిస్తే ఎంతటి వారైనా వదలం**

**2027 చివరికల్లా మొత్తం పోలీసు పోస్టుల భర్తీ**

**ఆహార కల్తీ అతి పెద్ద సమస్యగా మారింది**

**సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడికి పటిష్ఠ చర్యలు**

**పోలీస్ అమరవీరుల కార్యక్రమంలో సీఎం రేవంత్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరస్థులకు స్వేచ్ఛ ఇచ్చినట్లు కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది బాధితులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఆ పేరుతో ఇష్టానుసారం వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీసు అమరవీరులు సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషా మహల్ పోలీసు స్టేడియంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్‌రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన

మిగతా 2 లో



## మైసూర్‌లో రేవంత్ సందడి

**అంబారీలో కొలువైన అమ్మవారికి పూజలు**

**చాముండేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న రేవంత్**

2

## రామరాజ్యమే సుపరిపాలన సూచన

**భారత సంస్కృతిని ద్వేషించేవారు మన శత్రువులే: ప్రధాని**



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** దేశ గౌరవ ప్రతిష్ఠలను కించపరిచేవారు.. సంస్కృతిని ద్వేషించేవారు భారత్‌కు శత్రువులని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. అలాంటివారిని గుర్తించి ఓడించాలని ప్రజలకు పిలుపిచ్చారు. మంగళవారం ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన దసరా వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ‘శత్రువులకు వ్యతిరేకంగా ఏకమవ్వాలి. భారతమాత శత్రువులెవరో మనం గుర్తించి ఓడించాలి. ఈ దిశగా పవిత్ర విజయదశమి రోజున మరోసారి సంకల్పిద్దాం’ అని కోరారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రయాణాన్ని ఆపరాదంటూ శ్రీరామచంద్రుడు చూపిన మార్గాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకుని పాటించాలన్నారు. ఆత్మగౌరవం ఉంటేనే ఏ దేశమైనా పురోగమిస్తుందన్నారు.



## ఎర్రవల్లి ఆయుధపూజలో బిఆర్ఎస్ అధినేత

**కుటుంబ సభ్యుల సమక్షంలో దసరా వేడుకలు**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి నివాసంలో దసరా వేడు కలు ఘనంగా జరిగాయి. వేద పండితుల సమక్షంలో కేసీఆర్ సంప్రదాయ పద్ధతిలో వాహన పూజ, ఆయుధపూజ, నిర్వహి ంచారు. శమీ వృక్షానికి పూజ నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో కుటుంబ సభ్యులు ఇతర పార్టీ నేతలు పాల్గొనగా వారికి కేసీ ఆర్ దసరా శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## తప్ప తాగారు

**మస్తుగా..మస్తుగా.. మద్యం విక్రయాలు**

**పండుగతో భారీగా మద్యం విక్రయాలు**

**నాలుగు రోజుల్లోనే రూ.755 కోట్ల అమ్మకాలు**

**మద్యం ప్రియుల జల్సాకు గత రికార్డులు బద్దలు**

**ఈ నెలలో ఇప్పటికే రూ.2,055 కోట్లకు చేరిక**

2



దసరా పండుగ ఎప్పటిలాగే ప్రభుత్వానికి భారీగా కాసులు రాల్చింది. అయితే ఈసారి మాత్రం గత రికారులన్నింటినీ బద్దలు కొట్టింది. మద్యం ప్రియులు గతంలో ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో ఈసారి మద్యాన్ని కొనుగోలు చేశారు. దీంతో రాష్ట్రంలో ఈసారి మద్యం విక్రయాల్లో కొత్త రికార్డులు నమోదయ్యాయి. పండుగకు ముందు కేవలం నాలుగు పనిదినాల్లోనే ఏకంగా రూ. 755.14 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది.



## మాదకద్రవ్యాలు దేశానికి పెనుముప్పు

**2029 నాటికి మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం**

**డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా దేశ వ్యతిరేక శక్తులకు నిధులు**

**జాతీయ పోలీస్ స్మారకం వద్ద ఘన నివాళులు**

**మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి**

4

మాదకద్రవ్యాల దుర్వినియోగం భవిష్యత్ తరాలకు పెను ముప్పుగా పరిణమిస్తోందని, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక వనరుగా మారుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారు.

# అమరులకు అండగా

మొదటి పేజీ తరువాయి

అనంతరం 'అమరులు వారే' అనే పుస్తకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, పోలీసులపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరారు. బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని చెప్పారు. సమస్యలు, కష్టాలతో స్టేషన్‌కు వచ్చే బాధితులను మరిన్ని ఇబ్బందులకు గురి చేయవద్దని, వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని, అదే సమయంలో నేరస్థుల పట్ల కఠినంగా పోలీసు వైఖరి ఉండాలని సీఎం స్పష్టం చేశారు. పోలీసుల ప్రవర్తనే వారిపై ప్రజలకు నమ్మకాన్ని పెంచగలదని, పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో చట్ట పరిధిని దాటి పని చేయవద్దని సూచించారు. పోలీసులకు క్రమశిక్షణే బలమని, నిజాయితీయేగౌరవమని, ప్రజల్లో కలిగిన భరోసా భావనే పోలీసులకు లభించే గొప్ప గుర్తింపు అని సీఎం అన్నారు. జవాబుదారీతనం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుళ్లకు కోటి రూపాయలు పరిహారం ఇస్తున్నామని ప్రస్తావించారు. అమరుల కుటుంబా ల పిల్లలకు వైద్య విద్యలో ప్రత్యేక సీట్లు కేటాయించామని, పోలీసు భద్రతా సంక్షేమ నిధి నుంచి రూ16 లక్షలు, పోలీసు సంక్షేమ నిధి నుంచి రూ.8 లక్షలు అందించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు. పోలీసు శాఖలో 16 వేలకు పైగా ఖాళీలను గుర్తించగా, ఇప్పటికే ఐదు వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు. వచ్చే ఏడాది చివరిలోపు మొత్తం ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. మంచిరేవులలో 44 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. హోంగార్డుల రోజువారీ వేతనం రూ.1,000కి పెంచామని చెప్పారు. నేర పరిశోధనలో ఏఐకి ప్రాధాన్యం



ఇవ్వాలన్నారు. పోలీసు సమాచార వ్యవస్థ మొత్తాన్ని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అనుసంధానం చేశామని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకంగా మారిన ఆహార కల్తీని అరికట్టడానికి టీజీ సేఫ్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా దానిని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆహార కల్తీకి పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలేది లేద న్నారు. మహిళా భద్రతా కోణంలో స్టాండ్ విత్ హర్ అనే ప్రచార కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, మహిళలు, చిన్నారులకు తక్షణ రక్షణ అందించేందుకు స్పందన బృందాలు సిద్ధం చేశామని వివరించారు. చిన్నారుల కేసుల్లో సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు న్యా యం అందించడంలో జాప్యం చేయవద్దని సీఎం పోలీసులకు సూచించారు. పోలీసు శాఖలో యువరక్తం ఇంకా రావాలని కోరారు. అంతకుముందు డీజీపీ ఆనంద్ మాట్లాడుతూ, నిజాయితీగా ప్రతి పోలీసు సేవ చేయడమే అమరులకు ఇచ్చే నివాళి అన్నారు. ప్రజల సమస్యలకు చట్టప్రకారం నిజాయితీతో పరిష్కారం చూపాలన్నారు

# మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్

## అంబారీలో కొలువైన అమ్మవారికి పూజలు

## చాముండేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న రేవంత్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** అత్యంత వైభవంగా జరిగిన కర్ణాటక రాష్ట్ర మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్రెడ్డి పాల్గొన్నారు. ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముం డేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని దర్శించుకు న్నారు. కేరళం ముఖ్యమంత్రి వీడీ పాటు ఎంతో మంది దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులతో కలిసి సీఎం ఉ త్సవాలను వీక్షించారు. మైసూరు రాజభవనం ముందు నిర్వహించిన ఈ దసరా వేడుకల్లో పాల్గొనడానికి ముందు ముఖ్యమంత్రి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆహ్వానం మేరకు రేవం త్రెడ్డి మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొ న్నారు. కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందా లు, నృత్య బృందాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఊరేగింపులో పాల్గొన్నాయి. మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం బుధవారం రాత్రి అక్కడే బస చేశారు.



### నేడు కొడంగల్ లో పర్యటన...

సొంత అసెంబ్లీ నియోజకవర్గం కొడంగల్ సీఎం రేవంత్రెడ్డి గురువారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. అధికారుల తో పలు అంశాలపై కీలక సమీక్ష నిర్వహించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో వికారాబాద్ జిల్లా అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# సొంతూర్లో సీఎం దసరా వేడుకలు

## ఆంజనేయ స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా పూజలు

## మంత్రోచ్ఛారణల నడుమ జమ్మిచెట్టు వద్ద శమీపూజ

## గ్రామస్తులతో ప్రత్యేకంగా భేటీ

## రావణదహన కార్యక్రమం వీక్షణం

## పూలవర్షం కురిపించి స్వాగతం పలికిన కొండారెడ్డిపల్లి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నాగర్ కర్నూల్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి లో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం దస రా వేడుకలు జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయస్వామి ఆల యంలో పూజలు చేసిన అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జమ్మి చెట్టుకు సీఎం రేవంత్ పూజలు చేశారు. శమీ పూజ చేసి కోరిక రాశారు. వేడుకలలో కా గంగా రావణ దహనం కార్యక్రమాన్ని వీక్షి ంచారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలి కాప్టర్లో స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధు సూదన్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ నలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ఓపెన్టాప్ జీపులో గ్రామంలోకి బయలుదేరారు. మార్గమధ్యంలో గ్రామస్థులు, మహిళలు, అభిమానులు సంప్రదాయ పద్ధతుల్లో స్వాగతం పలుకుతూ దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి గ్రామంలోకి ప్రవేశించగానే డప్పులమోత, పూల జల్లులతో ఘనంగా స్వాగతం పలికారు. ఓపెన్లాప్ జీపులో గ్రామ వీధుల్లోకి వచ్చిన ముఖ్యమంత్రి గ్రామ ప్రజలకు, చిన్ననాటి మిత్రు లకు, అభిమానులకు అభివాదం చేశారు. గ్రామ పెద్దలు, స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడారు. గ్రామానికి చేరుకున్న అనంతరం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానాన్ని సందర్శించారు. వేద పండితులు పూర్ణకుం భంతో, మంత్రోచ్ఛారణల నడుమ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసిస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. రాష్ట్ర ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ముఖ్యమంత్రి స్వామివారిని ప్రార్థించారు. గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి కొట్ట మైసమ్మ దేవాలయాన్ని నంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### జమ్మి చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు

విజయదశమి వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి జమ్మి చెట్టుకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. దసరా పండుగలో విశిష్ట ప్రాధాన్యం కలిగిన జమ్మి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

తన చిన్ననాటి మిత్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో ఆత్మీ యంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నా రు. స్వగ్రామంతో తనకున్న అనుబంధాన్ని చాటుతూ గ్రామస్థులతో స్నేహపూర్వకంగా గడిపారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామంలో విజయదశమి వేడుకల్లో పాల్గొనడం, అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం, జమ్మి పూజలో భాగస్వామి కావడం, గ్రామస్థులతో ఆత్మీయంగా మెలగడం ముఖ్యమంత్రి పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో దసరా వేడుకలు ముగిసిన అనంతరం రోడ్డు మార్గాన హైదరాబాద్ కు బయల్దేరిన సీఎం మార్గ మధ్యంలో కల్వకుర్తి ప్రభుత్వ ఉ న్నతపాఠశాల మైదానంలో జరిగిన దసరా వేడుకలకు హాజరయ్యారు. దసరా వేడుకల్లో భాగంగా రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్య లో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సంబురాలు చేసుకున్నారు. ఎంపీ మల్లు రవి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తది తరులు పాల్గొన్నారు. కల్వకుర్తి ప్రజలకు విజయ దశమి శు భాకాంక్షలు తెలిపిన సీఎం... పాలమూరు జిల్లా ప్రజల్లో ఈ విజయ దశమి వెలుగులు నింపాలని, పాడిపంటలతో విలసిల్లాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం అదే దారిలో జడ్చర్లకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన దసరా వేడుకలకు హాజర య్యారు. ఇక్కడ కూడా రావణ దహనం కార్యక్రమాన్ని వీక్షించిన ఆయన జడ్చర్ల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అక్కడి నుండి నేరుగా జూబ్లీహిల్స్ లోని స్వగృహానికి చేరుకున్నారు.

# ఓపెన్ కాస్టుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు

## రామప్ప ఆలయ పరిరక్షణ అందరి బాధ్యత

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**ప్రజా దీవెన, ములుగు :** ములుగు జిల్లా వెంకటాపూర్ శివారులో సింగరేణి ఓపెన్ కాస్టు బొగ్గు గనికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ఆమె రామప్ప దేవాలయాన్ని సందర్శించగా.. బొగ్గు తవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా రామప్ప ఆలయాన్ని పరిరక్షించాలని రామప్ప పరిరక్షణ కమిటీ కన్వీనర్ అకిరెడ్డి రామ్మోహన్‌రావు మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వారసత్వ సంపదైన రామప్ప ఆలయాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని, దానికి ముప్పు వాటిల్లకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్త వహిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎవరూ అధైర్య పడొద్దని, ఆలయ పరిసరాల్లో ఎలాంటి తవ్వకాలు చేపట్టకుండా అధికారులతో సమావేశమై చర్చిస్తానని తెలిపారు. పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక లేకుండా ఎలాంటి ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం లేదని స్పష్టంచేశారు.



# 23 నుంచి దేశవ్యాప్త కార్యక్రమాలు

## ఇండీ కూటమి ప్రచారాన్ని తిప్పికొడుతాం: ఎంపీ లక్ష్మణ్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** విదేశీ నిధులతో దేశంలో తీవ్రమైన అరాచకం సృష్టించేందుకు కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో జరుగుతున్న ఆందోళనలు కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడానికేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశభద్రత, ప్రయోజనాలు ఎలా ఉన్నా అధికారమే పరమావధి అన్నట్టుగా రాహుల్‌గాంధీ తీరు మారిందని మండిపడ్డారు. ఇండీ కూటమి చేసున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు ఈ నెల 23 నుంచి నవంబర్ 5 వరకు దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, విపక్షాల అసలు నైజాన్ని ప్రజల ముందు ఎండగడతామని అన్నారు. ఆధారాలు లేకుండా కేవలం బురదజల్లే రాజకీయాలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# తెలంగాణ నీటిని అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక

## ఆర్డీఎస్ ఆయకట్టుకు పది రోజులైనా తుంగభద్ర నీరు చేరలేదు

## రైతుల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలం

## మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ మండిపాటు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణకు కేటాయించిన తుంగభద్ర జలాలను కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా తరలించుకుపోతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. తాగునీటి పేరుతో మన వాటా నీటిని కర్ణాటక మళ్లిస్తున్నదని, దీనిపై రేవంత్‌రెడ్డి ప్రభు త్వం తక్షణమే స్పందించి రాష్ట్ర రైతుల ప్రయోజనాలు కాపాడాలని డిమాం డ్ చేశారు. బోర్డు షెడ్యూల్ ప్రకారం.. నీటిని విడుదల చేసినా, పది రోజులు గడిచినా రాజోలిబండ మళ్లింపు పథకం (ఆర్డీఎస్) ఆయకట్టుకు నీరు చేరకపోవడంపై అనుమానాలు వ్యక్తంచేశారు. గతంలో 1,500 క్యూసెకులు విడుదల చేస్తే మూడు రోజుల్లోనే ఆర్డీఎస్‌కు చేరేవని, ఇప్పుడు వారం దాటినా రాకపోవడం ఆందోళనకరమని వాపోయారు. తెలంగాణకు రావాల్సిన నీటిని కర్ణాటక తమ ఎగువ ప్రాంతాల్లోనే మళ్లిస్తున్నదని ఆరోపించారు. ఈ వ్యవహారంపై తుంగభద్ర బోర్డు, రాష్ట్ర నీటిపారుదల శాఖ వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. ప్రతిరోజూ విడుదలవుతున్న నీటి పరిమాణం, వినియోగం, ఆర్డీఎస్‌కు వాస్తవంగా చేరుతున్న నీటి లెకలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి వెంటనే ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష జరిపి, కర్ణాటక ప్రభుత్వంతో చర్చించాలని సూచించారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

## రేవంత్‌కు బీఆర్ఎస్ నేత జీవన్‌రెడ్డి లేఖ

**ప్రజా దీవెన, జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంగా జోరుగా సాగుతున్న ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జీవన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి బుధవారం లేఖ రాశారు. ఆ లేఖ సారాంశం ఇలా.. 'జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సాండ్ బజార్‌ను ఏర్పాటుచేశారు. ఇసుక టన్నుకు రూ.1,300 చొప్పున 4 టన్నులకు టాక్స్ కలుపుకొని రూ.6 వేలకు వినియోగదారులకు విక్రయిస్తున్నారు. ఇదే ఇసుక గోదావరి నుంచి అనుమతి లేకుండా అక్రమ రవాణాదారులు రూ.4 వేలకే విక్రయిస్తుండటంతో వినియోగదారుడు సాండ్ బజార్ నుంచి కొనడం లేదు. తక్కువ ధరకు పోసే అక్రమ రవాణాదారులను ఆశ్రయిస్తుండటంతో ఆ దందా పెరిగిపోయింది. జిల్లా కేంద్రంలో సాండ్ బజార్ ప్రారంభించి ఏడాది గడుస్తున్నది. నెలకు 400 టన్నులకే పరిమితం కావడం ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. సాండ్ బజార్‌లో ధర ప్రజలకు ఆర్థికంగా భారం కావడం, ఓపెన్ మార్కెట్‌లో రూ.5 వేల లోపు ధరకే ట్రాక్టర్ ఇసుక లభిస్తుండటంతోనే కొనుగోళ్లు మందగించాయి. ఇదిలావుంటే జగిత్యాల జిల్లా కేంద్రానికి ఇరువైపులా 10 కిలోమీటర్ల మేర వరద కాలువ వెంట మట్టి అందుబాటులో ఉన్నది. నర్సింగాపూర్, మోతె, తిమ్మాపూర్, జాబితాపూర్, హన్మాజీపేట, పోరండ్ల, తాటిపల్లి, మోరపల్లిలో ఎలాంటి టెండర్ లేకుండా అక్రమార్కులు అక్రమంగా మట్టిని తవ్వి విక్రయిస్తున్నారు. వేలాది వృక్షాలు తొలగిస్తూ, పర్యావరణానికి విఘాతం కలిగిస్తుండగా జిల్లా అధికార యంత్రాంగం, మైనింగ్, రెవెన్యూ శాఖలు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. జగిత్యాల పరిసర గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం వరదకాలువ మట్టిని వినియోగించుకునేందుకు అనుమతిస్తే ప్రభుత్వానికి మైనింగ్ సెస్ వస్తుంది. తొలగించిన మట్టి స్థానంలో మనకు వందలాది ఎకరాల భూమి ప్రభుత్వ, ప్రజా అవసరాలకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. గనుల శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి ఇసుక, మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆలోచిస్తున్న క్రమంలో జగిత్యాలలో సాండ్ బజార్‌లో టన్ను ఇసుక ధరను రూ.1,300 నుంచి రూ.1,000కి తగ్గించాలి. ఎస్సారెస్పీ వరద కాలువ వెంట ఉన్న మట్టి తవ్వకాలకు అధికారికంగా అనుమతులు ఇవ్వాలి. అప్పుడే అక్రమ రవాణాకు అడ్డుకట్టపడి జిల్లాలో పచ్చదనం వెల్లివిరిసి, పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది' అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

# అస్థిరపరిచే శక్తులతో అప్రమత్తం

## దేశాన్ని అస్థిరపరిచే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పాలన మార్పుతో సమస్యలు పరిష్కారం కావు

## విజయదశమి వేడుకల్లో ఆర్ఎస్ఎస్ అధిపతి మోహన్ భగవత్

**నాగ్పూర్:** భారతదేశం మరింత రాష్ట్రీయ స్వయంసేవక శక్తివంతంగా ఎదగడం కొన్ని ప్రపంచ శక్తులకు ఇష్టం లేదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధిపతి మోహన్ భగవత్ అన్నారు. భారత్ బలపడితే తమ ఆధిపత్యానికి ఎవాలు ఎదురవుతుందనే ఆందోళన వాటిలో ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్ర నాగ్పూర్ రేషింబాగ్ మైదానంలో జరిగిన ఆర్ఎస్ఎస్ వార్షిక విజయదశమి సభలో ఆయన ప్రసంగించారు. భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసే లక్ష్యంతో జరిగే నిరసనలు తాత్కాలిక రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడవచ్చుని, అయితే అవి సమాజంలో విభేదాలను పెంచి, అసలు - సమస్యలను పరిష్కరించలేవని అన్నారు. ప్రభుత్వాన్ని మార్చినంత మాత్రాన పరిస్థితులు మారిపోతాయనే వాదన వాస్తవం కాదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కంటే రాజకీయ పరిస్థితులను మార్చడమే లక్ష్యంగా కొన్ని స్వార్థపూరిత శక్తులు నిరస" నలను ఉపయోగించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఈ వాదనకు ఉదాహరణగా బంగ్లాదేశ్, నేపాల్, ఫ్రాన్స్, అల్బేనియాల్లో చోటుచేసుకున్న అల్లర్లు, నిరసనలను ప్రస్తావించారు. పాశ్చాత్య దేశాలనుంచి ఉద్భవిస్తున్న పరి ణామాలు ప్రపంచవ్యాప్తంగా మర్యాద, శుభప్రదత్వం, సంస్కృతి, మానవ త్వం వంటి విలువలను దెబ్బతీసే ప్రమాదం ఉందని భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభావానికి అభివృద్ధి చెందిన దేశాలు సైతం గురవుతున్నాయని అన్నారు. ఢిల్లీలో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు, ప్రభుత్వ మార్పు కోసం కొన్ని వర్గాలు చేస్తున్న డిమాండ్ల నేపథ్యంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# మాదకద్రవ్యాలు దేశానికి పెనుముప్పు

## 2029 నాటికి మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

## జాతీయ పోలీస్ స్మారకం వద్ద ఘన నివాళులు

## మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి

**న్యూఢిల్లీ:** మాదకద్రవ్యాల దుర్వినియోగం భవిష్యత్ తరాలకు పెను ముప్పుగా పరిణమిస్తోందని, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక వనరుగా మారుతోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారు. 2029 డిసెంబర్ 31 నాటికి దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల సమస్యను నిర్మూలించే దిశగా పోలీసు బలగాలు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చా రు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ లక్ష్యానికి గడువును నిర్దేశించినట్లు తెలిపారు. పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం అమిత్ షా మాట్లాడారు. మాదకద్రవ్యాల నిర్మూలనను దేశ ప్రధాన ప్రాధాన్యతగా అభివర్ణించిన ఆయన, ఈ సమస్య వల్ల యువత భవిష్యత్ దెబ్బతినడంతో పాటు ఆర్థిక వ్యవస్థపై అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు మాదకద్రవ్యాల అక్రమ రవాణా ద్వారా నిధులు అందుతున్నాయని హెచ్చరించారు. నక్సలిజంపై పోరాటంలో భద్రతా బలగాలు సాధించిన విజయాలను అమిత్ షా ప్రస్తావించారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించే లక్ష్యాన్ని సాధించినట్లు పేర్కొంటూ, ఈ పోరాటంలో ఛత్తీస్ గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), కోబ్రా బెటాలియన్లు కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. 1981 నుంచి 2026 మార్చి వరకు నక్సలిజానికి సంబంధించిన హింసాత్మక ఘటనల్లో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది. దాదాపు 19,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన తెలిపారు. నక్సలిజంపై పోరాటంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సీఆర్పీఎఫ్, కోబ్రా బెటాలియన్, ఛత్తీస్గఢ్ పోలీసుల సేవలను కొనియాడారు.

### పోలీసు అమరవీరులకు ఘన నివాళి

పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం న్యూఢిల్లీలోని చాణక్యపురి లో ఉన్న జాతీయ పోలీస్ స్మారక చిహ్నం వద్ద పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజధాని నుంచి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ వివరాలను సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ హోం మంత్రికి వివరించారు. ఈ ర్యాలీలో రాష్ట్రాలు, యూటీలు, కేంద్ర సాయుధ పోలీసుబలగాలు, వివిధ కేంద్ర పోలీసు సంస్థలకు చెందిన 90 మంది పోలీసు రైడర్లు పాల్గొంటున్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో భాగంగా ఈ మోటార్ సైకిల్ ర్యాలీని చేపట్టారు

# ఎస్బీఐలో భారీగా డేటా లీక్

## 3,897 మంది ఖతాదారుల 3.75 లక్షల ఫైల్స్ బహిర్గతం

**న్యూఢిల్లీ:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు అయిన స్టేట్బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)పై సైబర్ దాడి జరిగింది. 3,897 మంది ఖాతాదారుల వ్యక్తిగత, బ్యాంకింగ్ సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు డార్క్వెబ్లో ఉంచారు. ఈ నెల 16వ తేదీనే ఈ డేటా లీక్కు సంబంధించి తమకు డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ (డీసీఏ)తోపాటు కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్-ఇండియా (సెర్ట్-ఇన్) నుంచి హెచ్చరికలు వచ్చాయని ఎస్బీఐ పేర్కొంది. ఈ సైబర్ దాడి వల్ల తమ బ్యాంకింగ్ కార్యకలాపాలకు ఎలాంటి విఘాతం కలగలేదని వెల్లడించింది. అయితే, డేటా లీక్ వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. లీక్ అని వారి ఖాతాల్లో ఉన్న డబ్బు ఎక్కడికీ పోదని భరోసా ఇచ్చింది. కానీ, ఆ ఖాతాదారులు కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించింది. "లీకైన డేటాను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు ఆయా ఖాతాదారులకు ఫోన్లు చేసి బ్యాంకు సిబ్బందిమని నమ్మించే ప్రయత్నం చేసే ప్రమాదం ఉంది. బ్యాంకు సిబ్బంది పేరుతో ఎవరైనా ఫోన్లు చేసి పిన్, ఓటీపీ, పాస్వర్డ్ లాంటివి అడిగే చెప్పొద్దు" అని కోరింది. ఇదిలా ఉండగా, దేశంలోని మరో పెద్ద బ్యాంకు అయిన హెచ్డీఎఫ్సీ బ్యాంకులోనూ సున్నితమైన డేటా లీక్ విషయం బయటకు వచ్చింది. ఈ బ్యాంకుకు చెందిన వ్యాపార వ్యూహాలు, ఇతర సున్నితమైన సమాచారాన్ని ఆ సంస్థకే చెందిన ఇద్దరు సీనియర్ అధికారులే స్వయంగా లీక్ చేసినట్లు గుర్తించారు.

### సైబర్ సెక్యూరిటీ సంస్థకే షాక్..

అంతర్జాతీయ స్థాయి సంస్థలకు డిజిటల్ సర్టిఫికేట్లు తయారుచేసి ఇచ్చే భారతీయ సైబర్ సెక్యూరిటీ సంస్థ ఈ-ముద్రకు సైబర్ నిపుణులు షాకిచ్చారు. ఆ సంస్థ గతేడాది తయారు చేసిన 8డిజిటల్ సర్టిఫికేట్ల కీలు అత్యంత బలహీనంగా ఉన్నాయని ఒక నిపుణుడు గుర్తించి కేవలం ఒక్క సెకనులోనే వాటిని ఛేదించారు. ఈ కీలను ఉపయోగించి నేరగాళ్లు నకిలీ వెబ్సైట్లను సృష్టించవచ్చు. అప్పుడు వినియోగదారుడు అసలు వెబ్సైట్లోకి వెళ్లకుండా దారిమళ్లించగలరు. ఈ చర్యలను బ్రౌజర్లు ఏమాత్రం గుర్తించలేవు. ఈ ఘటన నేపథ్యంలో గూగుల్, యాపిల్, మొజిల్లా, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఈ-ముద్ర డిజిటల్ సర్టిఫికేట్లను బ్లాక్ చేశాయి.

# తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

## విజయదశమి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ప్రజా దీవెన, మధిర :** రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యు త్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్ర మార్క ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళ వారం ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని బంజారా కాలనీ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆల యం. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆల యాలను సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వ హించారు. ముందుగా బంజరా కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన జమ్మిపూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అంద జేశారు. మల్లు భట్టి విక్రమార్క ప్రతి సంవత్సరం మరోసం జారా కాలనీ వెంకటే ఆలయంలో విజయదశమి సందర్భంగా ఆలయంలో ఉన్న ని వెంకటేశ్వర స్వామి జమ్మి చెట్టుకి ప్రత్యేకపూజలు నిర్వహించేసంప్రదాయం అనేక సంవత్సరాలుగా ఉంది. దీనిలో భాగంగా ఈ సంవత్సరం కూడా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హైదరాబాదు. నుండి ప్రత్యేకంగా మధిరకు వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రం సుభిక్షంగా ఉండా లంటూ స్వామి వారి వద్ద కోరికల పత్రాలు ఉంచి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లాది వాసు సవిత దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి పట్టువస్త్రాలు అందజేసి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మధిర మున్సిపల్ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ చైర్పర్సన్ సామినేని సుజాత కౌన్సిలర్లు పాల్గొన్నారు. చేరుకున్న ఉప ముఖ్యమంత్రికి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధు అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి నిర్వహించిన ఆయనకు అర్చకులు వేదాశీర్వచనం అందించి లు ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు తీర్థప్రసాదాలు సమర్పించారు. అభిమానులు జమ్మి అందించి దసరా శుభాకాంక్షలు తెలిపా రెండు ఆలయాల వద్ద భట్టి విక్రమార్కకు స్థానికులు, రు. వారిని అప్యాయంగా పలక రించిన ఉప ముఖ్యమంత్రి జేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజా రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియ ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# రంగధాంపల్లిలో రావణాసుర దహనం

## విజయదశమి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు



**ప్రజా దీవెన, సిద్దిపేట :** సిద్దిపేట పట్టణంలోని రంగధాంపల్లి మూడో వార్డులో విజయదశమి (దసరా) వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద ఆలయ అధ్యక్షుడు ఆంజనేయులు, కమిటీ సభ్యులు, వార్డు నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ ఉపనేత తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రజలకు విజయదశమి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... విజయదశమి పర్వదినం ప్రజల ఇళ్లలో ఆనందం, ఆయు రారోగ్యాలు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో రంగథాంపల్లి గడ్డకు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఈ ప్రాంతం నుంచి పోరాటానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. తెలంగాణ సాధన అనంతరం సిద్దిపేట ప్రాంతంలో విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలల అభివృద్ధితో పాటు రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరిందన్నారు. ఒకప్పుడు సిద్దిపేటలో తీవ్ర నీటి ఎద్దడి ఉండేదని, ఆడపిల్లను ఈ ప్రాంతానికి ఇచ్చేందుకు కూడా ఆలోచించేవారని తెలిపారు. బతుకమ్మ పండుగ సమయంలో చెరువుల్లో నీరు లేక గుంతలు తవ్వి, ప్లాస్టిక్ కవర్లు ఏర్పాటు చేసి నీటిని నింపి బతుక నమ్మలు ఆడుకునే పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. సాగునీరు, తాగునీటితో సిద్దిపేటకు కొత్త గుర్తింపు కేసీఆర్ నాయకత్వంలో కొండపోచమ్మ సాగర్, మల్లన్నసాగర్, రంగ నాయకసాగర్, గౌరవెల్లి, అనంతగిరి ప్రాజెక్టుల ద్వారా సిద్ది పేట జిల్లాకు సాగునీరు, తాగునీటి సదు-పాయాలు మెరుగు పడ్డాయని తెలిపారు. రిజర్వాయర్లతో సిద్దిపేట జిల్లా నీటి వన రులకు కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. రైరుల సంక్షేమం. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నా రు. సిద్దిపేట ప్రజలు సుబిక్షంగా ఉండాలన్నదేకేసీఆర్ ఆరాంక్ష అని తెలిపారు. సిద్దిపేట నుంచి రైలు మార్గంలో ఢిల్లీ, తిరుపతి లోకి రావడం సంతోషకరమని హరీష్ రావు అన్నారు. భవిష్య త్తులో సిద్ధిపేటకు యూనివర్సిటీ తీసుకురావడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల వంటి ప్రాంతాలకు ప్రయాణించే సదుపాయం అందుబాబు సమస్యలను పట్టించుకుం టుందా లేదా అన్నది ప్రజలు గమ నించాలని సూచించా రు. సిద్దిపేటలో మళ్లీ అభివృద్ధి కొన సాగాలన్నా, ప్రజలకు మంచి రోజులు రావాలన్నా వారి సహకారం అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడానికి మద్దతు కీలకమని అన్నారు.

### ఆకట్టుకున్న రావణాసుర దహనం

విజయదశమి సందర్భంగా నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమాన్ని తిలకించేందుకు సిద్దిపేట పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పాలపిట్టను వీక్షిస్తూ, రావణాసుర దహనాన్ని తిలకిస్తూ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. రంగధాంపల్లి నాయకు లు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు సమష్టిగా నిర్వహించిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రంగధాంపల్లి ప్రజ లకు హరీశరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజాకౌన్సిలర్ వంగరేణుక తిరుమల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కొండం సంపత్, ఐలయ్య, ముత్యాలకనక ప్. భానుచందర్, రమేష్, దుర్గారెడ్డి, నాయని చంద్రం, శేఖర్, రాజు, ఆంజనేయులు, స్రవంతి, ప్రశాంత్, ఎల్లం, గిరి యాద నవీన్ తదితరులు పాల్గొన్నారు. వార్డు నాయకుడు వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్తోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు.

# గ్లోబల్ సమ్మిట్పై సెలబ్రిటీలతో షార్ట్ ఫిల్మ్‌లు

## రాష్ట్ర సాంస్కృతిక వైభవం చాటేలా ప్రచారం

## పెట్టుబడుల వేదికపై తెలంగాణ కళావైభవం

## సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు

## డిసెంబర్ 9న ప్రత్యేక కల్చరల్ కార్నివాల్

## ఏర్పాట్లపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర డిసెంబర్ నెలలో చేపట్టనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్పై సినీ ప్రముఖులు, ఇతర సెలబ్రిటీల భాగస్వామ్యంతో ప్రత్యేక షార్ట్ ఫిల్మ్ రూపొం దించి విస్తృత ప్రచారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసేలా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను నిర్వహించాలని సూచిం చారు. సమ్మిట్ లో జానపద, శాస్త్రీయ సంగీతం, నృత్యాల తోపాటు రాష్ట్ర సంప్రదాయ కళారూపా లకు విస్తృత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమ్మిట్ ఏర్పాట్లపై బుధ వారం ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షిం చారు. ప్రారం భోత్సవం, అతిథుల కు స్వాగతం, సాంస్కృతిక ప్రదర్శ నలు, ప్రచార కార్యక్రమాల నిర్వహ ణపై దిశానిర్దేశం చేశారు. జాతీయ, అం తర్జా తీయపారిశ్రామికవేత ప్రభుత్వంలు, ప్రతి నిధులు హాజరు కానున్న నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళారూపాలతో వారికి ఘన ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎమ్మిట్లో భాగంగా డిసెంబర్ 7 నుంచి9 వరకురక్షా ఎక్స్పో నిర్వహించనున్నట్లు తెలిపారు. చివరి రోజైన డిసెంబర్ 9న ఏర్పాటు చేయనున్న ఎయిర్ షోను వీక్షించేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున. అదే రోజు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ప్రత్యేక కల్చర ల్ కార్నివాల్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 24న హైదరాబాద్లో, 29న న్యూఢిల్లీలో సమ్మిట్ కర్టెస్ రైజర్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చాలని సీఎస్ సూచించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు అంతర్జా తీయ విమానాశ్రయా ల్లో సమ్మిట్, రక్షా ఎక్స్ పోలకు సంబంధించిన ప్రచార హోర్డిం గులుఏర్పాటు చేయాల న్నారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ తోపాటు ప్రముఖ ప్రాంతాల్లోనూ ప్రచా రం చేపట్టాలని చెప్పారు. హైదరాబా ద్ లో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మార్గం, ప్రధాన రహదారులు, ప్రముఖ ప్రాంతాలు, స్టార్ హోటళ్ల వద్ద వెంటనే హోర్డింగులు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. జాతీయ స్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా తోపాటు సామాజిక మాధ్య మాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచిం చారు. సమీక్షలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్య కార్యదర్శి శివా గోయల్, కార్యద రులు హరిచందన, శశాంక, ముకుంద్ రెడ్డి, అజీత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్ మల్సూ ర్, డిజిటల్ విభాగం డైరెక్టర్ కర్రీ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రవల్లి ఆయుధపూజలో బిఆర్ఎస్ అధినేత

**కుటుంబ సభ్యుల సమక్షంలో దసరా వేడుకలు**

**గజ్వేల్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి నివాసంలో దసరా వేడు కలు ఘనంగా జరిగాయి. వేద పండితుల సమక్షంలో కేసీఆర్ సంప్రదాయ పద్ధతిలో వాహన పూజ, ఆయుధపూజ, నిర్వహి ంచారు. శమీ వృక్షానికి పూజ నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో కుటుంబ సభ్యులు ఇతర పార్టీ నేతలు పాల్గొనగా వారికి కేసీ ఆర్ దసరా శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఎర్రవల్లిలో నిర్వహించిన దసరా వేడుకల్లో... కేసీఆర్ సతీమణి శోభ, కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కోడలు శైలిమ, మనుమడు కల్వకుంట్ల హిమాన్షు రావు కుటుంబ సభ్యులతో పాటు.. మాజీ హోంమంత్రి మహమ్మద్ ఆలీ, బీఆర్ఎస్ నేతలు జహంగీర్, జుబేర్ పాషా పాల్గొన్నారు.

# భార్య చేతిలో భర్త హతం

**మర్మాంగాలను పిసికి, గాజుతో కోసి.. పాలమూరు జిల్లాలో ఘటన**

**ప్రజా దీవెన, మహబూబ్‌నగర్ :** వివాహేతర సంబంధాలకు అడ్డొస్తున్నాడని కట్టుకున్న భర్తను ఓ భార్య దారుణంగా హత్యచేసింది. మద్యం మత్తులో ఉండగా.. అతడి మర్మాంగాలను పిసికి, గాజుతో కోసి హతమార్చింది. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకుంది. నవాబ్‌పేట మండలం తీగలపల్లి గ్రామానికి చెందిన పెద్దమోని శ్రీను (50)కు 24 ఏళ్ల క్రితం లక్ష్మమ్మతో వివాహమైంది. వారికి ఇద్దరు కుమారులు. రెండేళ్లుగా మహబూబ్‌నగర్‌లోని హనుమాన్‌నగర్‌లో నివాసం ఉంటూ భార్యభర్తలు ఇద్దరూ కూలి పనులు చేసుకుంటున్నారు. తాగుడుకు బానిసైన లక్ష్మమ్మ ఒకరితో వివాహేతర సంబంధం కలిగి ఉంది. జల్సాలకు డబ్బులు సరిపోవడం లేదని మరికొంత మందితోనూ వివాహేతర సంబంధం పెట్టుకుంది. విషయం తెలిసిన భర్త శ్రీను భార్యతో తరచూ గొడవపడేవాడు. తన విలాసాలకు అడ్డుగా ఉన్న తన భర్తను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని ఆమె అనుకుంది. ఈ క్రమంలోనే ఈనెల 19న రాత్రి భార్యాభర్తలు మద్యం సేవించారు. అప్పటికే భార్యపై అనుమానం ఉన్న భర్త ఆమెను నిలదీశాడు. మత్తులో ఉన్న భర్తను తోసేయడంతో అతడు కింద పడిపోయాడు. వెంటనే భార్య అతడి మర్మాంగాలను పిసికేసింది. అపస్మారక స్థితిలోకి వెళ్లగా.. ఇంట్లో ఉన్న అద్దం పగులకొట్టి ఓ ముక్కతో మర్మాంగాలను కోసేసింది. ఎడమ కన్నుపై గాజు ముక్కతో పొడవగా తీవ్రగాయాలతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. అనంతరం లక్ష్మమ్మ అక్కడి నుంచి పరారైంది. కేసు నమోదు చేసిన టూటౌన్ పోలీసులు.. బుధవారం నిందితురాలిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

# తప్ప తాగారు

**పండుగతో భారీగా మద్యం విక్రయాలు**

**నాలుగు రోజుల్లోనే రూ.755 కోట్ల అమ్మకాలు**

**మద్యం ప్రియుల జల్సాకు గత రికార్డులు బద్దలు**

**ఈ నెలలో ఇప్పటికే రూ.2,055 కోట్లకు చేరిక**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దసరా పండుగ ఎప్పటిలాగే ప్రభుత్వానికి భారీగా కాసులు రాల్చింది. అయితే ఈసారి మాత్రం గత రికారులన్నింటినీ బద్దలు కొట్టింది. మద్యం ప్రియులు గతంలో ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో ఈసారి మద్యాన్ని కొనుగోలు చేశారు. దీంతో రాష్ట్రంలో ఈసారి మద్యం విక్రయాల్లో కొత్త రికార్డులు నమోదయ్యాయి. పండుగకు ముందు కేవలం నాలుగు పనిదినాల్లోనే ఏకంగా రూ.755.14 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. సాధారణ రోజుల కంటే పండుగ సమయంలో మద్యం విక్రయాలు పెరగడం సహజమే అయినప్పటికీ.. ఈసారి నమోదైన లెక్కలు మాత్రం గత రికార్డులన్నింటినీ మించిపోయాయి. దీంతో ఎక్సైజ్‌శాఖ ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరింది. ముఖ్యంగా పండుగకు ముందురోజైన ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా రూ.303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. దసరా ముం దస్తు విక్రయాల సరళిని పరిశీలిస్తే.. అక్టోబరు 14న రూ.102.17 కోట్ల విక్రయాలు జరిగాయి. 15న డిపోలకు సెలవు కాగా...తిరిగి 16న రూ.126.32 కోట్ల వ్యాపారం జరిగింది. ఇక 17న ఏకంగా రూ.223.25 కోట్ల మద్యం అమ్ముడైంది. 18న ఆదివారం కావడంతో ఆరోజు కూడా డిపోలకు సెలవు. అయితే 19న మాత్రం మునుపెన్నడూ లేని స్థాయిలో వ్యాపారం జరిగింది. విక్రయాల రకాల విషయానికి వస్తే.. ఎప్పటిలాగే బీర్ల హవా కొనసాగింది. ఈ నాలుగు రోజుల వ్యవధిలోనే మొత్తం 10.44 లక్షల కేసుల బీర్లు అమ్ముడవగా.. 6.83 లక్షల కేసుల హార్డ్ లిక్కర్ విక్రయాలు నమోదయ్యాయి. ఈ గణాంకాలతో అక్టోబరు 19 నాటికి ఈ ఒక్క నెలలోనే మొత్తం మద్యం అమ్మకాలు రూ.2,055 కోట్లకు చేరుకున్నాయి. గతంలో సెప్టెంబరు నెలలో రూ.3,209 కోట్లు, ఆగస్టులో రూ.3,482 కోట్ల విక్రయాలు జరగగా, దసరా సీజన్ కావడంతో అక్టోబరు ముగిసేసరికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది దసరా సీజన్ నాలుగు రోజుల్లో నమోదైన రూ.698 కోట్లతో పోలిస్తే.. ఈసారి విక్రయాలు గణనీయంగా పెరిగాయి. రాష్ట్రంలోని 17 డిపోల ద్వారా సరఫరా అయ్యే మద్యాన్ని.. వ్యాపారపరంగా 2,620 వైన్‌షాపులు, 1,113 బార్ అండ్ రెస్టారెంట్లు, ఇవి కాకుండా పబ్బులు, క్లబ్బుల ద్వారా విక్రయిస్తుంటారు.

# తిరుగు ప్రయాణం పల్లె టూ పట్నం

**పట్నం తిరిగొస్తున్న జనం .. రాజధానికొచ్చే రహదారుల కిటకిట**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దసరా పండుగకు సొంతూర్లకు వెళ్లిన ప్రజలు తిరిగి రాజధాని హైదరాబాద్ బాట పట్టారు. బుధవారం సాయంత్రం నుంచే నగరానికి దారితీసే ప్రధాన రహదారులన్నీ వాహనాలతో కిటకిటలాడుతున్నాయి. విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. నారట్‌పల్లి, చిట్యాల, పెద్దకాపర్తి మీదుగా చౌటుప్పల్ పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వరకు వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. భారీ సంఖ్యలో కార్లు, బస్సులు రహదారిపైకి చేరడంతో కనుచూపుమేర ఎటుచూసినా వాహనాల వరుసలే కనిపించాయి. రద్దీ ని నియంత్రించేందుకు అధికారులు పంతంగి టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ వైపు 9 టోల్‌బూత్‌లను కేటాయించి వాహనాలను వేగంగా పంపిస్తున్నారు.

# నాయకులే గీత దాటితే ఎలా

**నాయకులే దాటితే.. మిగిలిన వారిని నియంత్రించడం కష్టం**

**విదేశాల్లో విద్యార్థుల ఆందోళనలు హింసాత్మకం అయ్యాయ్**

**సీజేపీ నేతల తీరుపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసంతృప్తి**

**మీరు జెన్‌జీ కాదు కదా అని వ్యాఖ్య**

**పిటిషన్ వెనక్కి తీసుకున్న నేతలు**



**న్యూఢిల్లీ :** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా వ్యవహారశైలిపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అనుమతి లేని ప్రాంతంలో నిరసనకు దిగడం, పోలీసుల బారికేడ్లను దాటి వెళ్లడం వంటి చర్యలు శాంతిభద్రతల సమస్యలకు దారితీస్తాయని వ్యాఖ్యానించింది. నిరసనల్లో నాయకులే బారికేడ్లను దాటితే, వారిని అనుసరించి ఇతరులు కూడా రావచ్చని, వారందరినీ నియంత్రించడం కష్టమవుతుందని పేర్కొంది. విదేశాల్లో(తాజాగా ఫ్రాన్స్‌లో) విద్యార్థుల ఆందోళనలు కాస్తా హింస, భవనాల దహనం వరకు వెళ్లిన ఉదంతాలను ఈ సందర్భంగా ప్రస్తావించింది. సీజేపీ నేతల జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా బుధవారం జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు అనుమతి లేకున్నా అక్కడికి వెళ్లడం, గతంలో ఇచ్చిన శాంతిభద్రతల హామీ పత్రాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలపై కోర్టు ప్రశ్నలు సంధించింది. విచారణ సందర్భంగా నేతల వయసును కూడా హైకోర్టు ప్రశ్నించింది. సౌరవ్ వయసు 27 ఏళ్లు, అశుతోష్ వయసు 32 ఏళ్లు అని వారి తరఫు న్యాయవాది చెప్పారు. స్పందించిన ధర్మాసనం.. వీరేమీ జన్‌జీ కాదని వ్యాఖ్యానించింది. 1997 తర్వాత పుట్టిన వారిని మాత్రమే జెన్‌జీ అంటారని పేర్కొంది. తొలుత విద్యార్థుల ఆందోళనగా ప్రారంభమైన నిరసన ఇప్పుడు మరో అంశం చుట్టూ సాగుతోందని, నిరసనకారులు మారకపోయినా ఆందోళనకు కారణాలు మారుతున్నాయని కోర్టు పేర్కొంది.

**సౌరవ్, అశుతోష్ విడుదల**

సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా.. తిహార్ జైలు నుంచి బుధవారం రాత్రి విడుదలయ్యారు. జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలకు ప్రభుత్వం తిరిగి అనుమతిచ్చే వరకు ఆ ప్రాంతంలో ఎలాంటి నిరసన ప్రదర్శనలు చేపట్టమని సౌరవ్, అశుతోష్ లిఖితపూర్వక హామీ ఇచ్చారు. అలాగే రూ.50వేల చొప్పున పూచీకత్తు బాండ్లు సమర్పించారు. దీంతో స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎస్ఈఎం) వారి విడుదలకు ఆదేశాలు చేశారు. ఈ నెల 14న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అనుమతి లేకుండా నిరసనలు చేసిన కేసులో వారిని అరెస్టు చేయగా ఎస్ఈఎం..7 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపిన సంగతి తెలిసిందే.

**సీజేపీ ఉద్యమానికి తాత్కాలిక విరామం**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ తాము చేస్తున్న పోరాటాలకు పండుగల నేపథ్యంలో తాత్కాలిక విరామం ఇస్తున్నామని సీజేపీ వ్యవస్థాపకుడు దీప్కే వెల్లడించారు. పండుగల వేళ కాక్రోచ్‌లంతా తమ కుటుంబాలతో సంతోషంగా గడపాలని పిలుపునిచ్చారు. అంతేకాక,. సీజేపీ అధికార ప్రతినిధులు అశుతోశ్ రంకా, సౌరవ్ దాస్ సీజేపీ అసలైన నాయకులని, ఇప్పటివరకు వారి ఆదేశాలనే తాను పాటిస్తున్నానని దీప్కే పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వీడియో సందేశం విడుదల చేశారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఆందోళనలు, బంగ్లాదేశ్, నేపాల్‌లో జరిగిన ఘటనలతో సీజేపీ నిరసనలకు పోలిక పెడుతున్న వారు సిగ్గు పడాలని దీప్కే ఎద్దేవా చేశారు. సీజేపీ పోరాటాలకు ప్రధాన బలం శాంతి అని తెలిపారు.

# అగ్రరాజ్యంలోనూ ఓట్ చోరీ వివాదం

**మధ్యంతర ఎన్నికల వేళ ఓటర్ల జాబితాల వివాదం**

**అధ్యక్షుడు ట్రంప్, న్యాయశాఖపై డెమోక్రాట్ల కేసు**

**నెవాడాలో డేటాపై ప్రశ్నలు**

**కాలిఫోర్నియాతో న్యాయశాఖ వివాదం**

**వాషింగ్టన్:** అమెరికాలోనూ ఓటర్ల అంశం వివాదాస్పదం అవుతోంది. మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాల నుంచి అనుమానిత విదేశీయుల పేర్లను తొలగించే ప్రయత్నాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అమెరికా న్యాయశాఖపై డెమోక్రటిక్ పార్టీ నేతలు కోర్టును ఆశ్రయించారు. ఈ చర్యలు ఎన్నికలపై ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని వారు ఆరోపించారు. కాలిఫోర్నియా. నెవాడా వంటి రాష్ట్రాల్లో పౌరసత్వంపై అనుమానాలున్న ఓటర్ల మెయిల్ ద్వారా వేసిన వేలాది ఓట్లను పక్కన పెట్టాలని ట్రంప్ ప్రభుత్వం కోరడాన్ని డెమోక్రాట్లు సవాలు చేశారు. ఇందుకు ఉపయోగిస్తున్న కేంద్ర ప్రభుత్వ డేటా నాణ్యత లోపభూయిష్టంగా ఉందని, అందులో తరచూ తప్పులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. డెమోక్రటిక్ సెనేట్, ప్రతినిధుల సభ ఎన్నికల ప్రచార కమిటీలతో పాటు ఇతర సంస్థలు మంగళవారం వాషింగ్టన్లో ఈ పిటిషన్ దాఖలు చేశాయి. రాష్ట్రాల ఎన్నికల నిర్వహణ అధికారాల్లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటోందని, రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రాన్ని ఉల్లంఘిస్తోందని వారు వాదించారు.




**నెవాడాలో డేటాపై ప్రశ్నలు**

నెవాడాలో దాదాపు 16 వేల మంది పౌరసత్వం లేని వ్యక్తులు ఓటర్ల జాబితాలో ఉన్నట్లు తొలుత హోంల్యాండ్ సెక్యూరి టీ విభాగం పేర్కొందని డెమోక్రాట్లు తెలిపారు. అయితే ఆ సంఖ్యను ఆ తర్వాత 185 మందికి తగ్గించారని ఆరోపించా రు. వారు కూడా అమెరికా పౌరులేనని రాష్ట్ర అధికారులు సూచించినప్పటికీ, ప్రభుత్వం తన వాదనకు ఆధారాలు చూపలేకపోయిందని పిటిషన్ లో పేర్కొన్నారు.

**కాలిఫోర్నియాతో న్యాయశాఖ వివాదం**

అనుమానిత విదేశీ ఓటర్లను గుర్తించి తొలగించేప్రయత్నంలో సహకరించలేదని ఆరోపిస్తూ అమెరికా న్యాయశాఖ గత వారం కాలిఫోర్నియా రాష్ట్రంపై కేసు వేసింది. రాష్ట్రంలోని సుమారు 20 వేల వివాదాస్పద మెయిల్ బ్యాలెట్లను పౌరసత్వం నిర్ధారణ అయ్యే వరకు పక్కన పెట్టాలని కోర్టును కోరింది. అయితే, అక్రమ ఓటింగ్ను నిరోధించేందుకు ఇప్పటికే రాష్ట్ర చట్టాలు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ అభ్యర్థన వాటిలో జోక్యం చేసుకుంటోందని పేర్కొంటూ కాలిఫోర్నియా మంగళవారం ఆ అభ్యర్థనను తిరస్కరించాలని న్యాయ మూర్తిని కోరింది. మధ్యంతర ఎన్నికల్లో తమ మెజారిటీని నిలబెట్టుకోవాలని రిపబ్లికన్ పార్టీ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ వివాదం ప్రాధాన్యం సంతరించుకుంది.

# వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు

**భారత్‌లో నిరసనలు ఆ దేశ అంతర్గత వ్యవహారం: అమెరికా విదేశాంగ మంత్రి రుబియో**

**ముంబై :** భారత్, అమెరికాల మధ్య కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నప్పటికీ.. కీలకమైన ఉమ్మడి అంశాల్లో పూర్తిస్థాయిలో ఏకాభిప్రాయం ఉందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెప్పారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో అంతర్జాతీయ జలరవాణా మార్గాలపై ఎవరి పెత్తనం ఉండకూడదని.. స్వేచ్ఛగా రవాణా సాగాలన్నది ఇరుదేశాల అభిప్రాయమని తెలిపారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరిగే అవకాశం ఉందని.. కేవలం కొన్ని అంశాల్లో పీటముడి కొనసాగుతోందని చెప్పారు. రెండు రోజుల భారత పర్యటనకు వచ్చిన ఆయన మంగళవారం ముంబైలో 'ఫ్రీడమ్ 250' కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం గుజరాత్‌లోని రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీని సందర్శించి మాట్లాడారు. "భారత్, అమెరికాల మధ్య కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నాయన్నది నిజమే. కానీ ఇంతటి విస్తీర్ణం, ప్రాధాన్యమున్న, ఇరుదేశాల జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉన్న కీలక అంశాలపై మాత్రం భారత్, అమెరికా మధ్య బలమైన ఏకాభిప్రాయం ఉంది. భారత్ శక్తివంతమైన, ప్రభావవంతమైన, అభివృద్ధి చెందిన దేశం. అమెరికాకు బలమైన భౌగోళిక, రాజకీయ భాగస్వామి. 21వ శతాబ్దం ఎలా ఉండబోతోందన్న దాన్ని సానుకూల దిశగా నిర్దేశించడంలో భారత్–అమెరికా సంబంధాలు కీలక పాత్ర పోషిస్తాయని నమ్ముతున్నాను" అని రూబియో పేర్కొన్నారు. గత మూడు నెలల్లో రెండోసారి భారత పర్యటనకు వచ్చిన ఆయన.. నిజానికి తాను రావాల్సింత తరచుగా భారత్‌లో పర్యటించడం లేదన్నారు. సీఈసీకి వ్యతిరేకంగా భారత్‌లో సీజేపీ, ప్రతిపక్షాలు చేపట్టిన నిరసనలపై వ్యాఖ్యానించేందుకు రూబియో నిరాకరించారు. భారత్‌లో యువత నిరసనలను కఠినంగా అణచివేస్తున్నారంటూ 20 మంది ఐక్యరాజ్యసమితి నిపుణులు ఆందోళన వ్యక్తం చేయడాన్ని పరోక్షంగా తప్పుపట్టారు. ప్రజలు తమ అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేయడం ప్రతి దేశంలోనూ సాధారణమేనని, అమెరికాలోనూ ప్రతిరోజూ నిరసనలు జరుగుతాయని స్పష్టం చేశారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని, నిరసనలు దేశ అంతర్గత రాజకీయ వ్యవహారమని.. ఈ అంశంలో ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయలేనని చెప్పారు.

# యూపీలో 2 కోట్ల ఓట్లు హుష్!

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియ పూర్తైన 13రాష్ట్రాలు, 3కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన ప్రాథమిక ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) ప్రకటించింది. ఆయా రాష్ట్రాల్లో ప్రస్తుతం.. వార్షిక ప్రత్యేక రివిజన్ సమ్మరీ(ఎస్ఎసఆర్) కొనసాగుతోందని తెలిపింది. ఇది పూర్తైన తర్వాత ముసాయిదా జాబితాలను నవంబరు 12న ప్రకటించనున్నట్టు తెలిపింది. అయితే, డిసెంబరు 11 వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు తీసుకోనున్నారు. తుది జాబితాలను జనవరి 4న ప్రకటించనున్నారు. కాగా, అన్ని రాష్ట్రాల్లోనూ సర్ కారణంగా ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఉత్తరప్రదేశ్(యూపీ)లో 15.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. సర్ ప్రక్రియ తర్వాత 13.39 కోట్ల మంది మాత్రమే అర్హులుగా తేలారు. అంటే 2.05 కోట్ల మంది ఓట్లు గల్లంతయ్యాయి. ప్రస్తుత జాబితాలో పంజాబ్‌లో 2.01 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సర్ ప్రక్రియకు ముందు ఈ రాష్ట్రంలో 2.14 కోట్ల మంది ఉండడం గమనార్హం. దాదాపు 13.6 లక్షల మంది ఓట్లు గల్లంతయ్యాయి. బిహార్‌లో 7.89 కోట్ల మంది ఓటర్లకుగాను తాజా జాబితాలో 7.42 కోట్ల మంది మాత్రమే మిగిలారు. పశ్చిమ బెంగాల్‌లో 83.86 లక్షల మంది ఓటు కోల్పోయారు. గతంలో 7.69 కోట్ల మందికి ఓటు హక్కు ఉండగా, తాజా జాబితాలో ఇది 6.86 కోట్లుగానే ఉంది. తమిళనాట.. 6.41 కోట్లకు గాను 5.67 కోట్ల మంది ఓటర్లే తుది జాబితాలో చోటు దక్కించుకున్నారు. గుజరాత్‌లో 5.08 కోట్ల మంది ఓటర్లకుగాను సర్ ప్రక్రియ తర్వాత 4.40 కోట్ల మంది ఓటర్లే జాబితాలో ఉన్నారు. అంటే 68 లక్షల ఓట్లు గల్లంతయ్యాయి. కేరళంలో స్వల్పంగా 9 లక్షల ఓట్లు మాత్రమే గల్లంతయ్యాయి. ఇక్కడ మొత్తం 2.78 కోట్ల మంది ఓటర్లు ఉండగా సర్ తర్వాత 2.69 కోట్లుగా నమోదైంది. సర్‌పై ఆందోళనల వేళ ఎన్నికల సంఘం ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో మరో కీలక మైలురాయి

## 5వ యూనిట్ ట్రయల్ రన్ సక్సెస్

## 4,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి దిశగా మరో అడుగు



**ప్రజా దీవెన, నల్లగొండ:** తెలంగా ణ విద్యుత్ రంగానికి మరింత బ లాన్నిచ్చే దిశగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మరో కీలక ఘట్టా న్ని అధిగమించింది. నల్లగొండ జిల్లాలో నిర్మిస్తున్న ఈ ప్రతిష్ఠా త్మక విద్యుత్ ప్రాజెక్టులో ఐదో యూనిట్ ట్రయల్ రన్‌ను అధికా రులు విజయవంతంగా పూర్తి చే శారు. దీంతో మొత్తం 4,000 మె గావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యా న్ని చేరుకునే దిశగా ప్లాంట్ మరో ముందడుగు వేసింది.

### విద్యుత్ రంగానికి మరింత ఊతం

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడంతో పాటు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిరంతర విద్యుత్ సరఫ రా అందించాలనే లక్ష్యంతో యా దాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ని ర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో ఐదో యూనిట్ ట్రయల్ రన్ విజయ వంతం కావడం విద్యుత్ ఉ త్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే క్రమం లో కీలక పరిణామంగా నిలిచింది.

### పూర్తిస్థాయి ఉత్పత్తిపై ఆశలు

ఐదో యూనిట్ ట్రయల్ రన్ విజ యవంతం కావడంతో, తదుపరి దశల్లో అవసరమైన సాంకేతిక ప్ర క్రియలను పూర్తి చేసి యూనిట్ ను పూర్తిస్థాయిలో అందుబా టు లోకి తీసుకురావడంపై అధికారు లు దృష్టి సారించనున్నారు. ఈ యూనిట్ కార్యకలాపాలు పూర్తి స్థాయిలో ప్రారంభమైతే రాష్ట్ర వి ద్యుత్ వ్యవస్థకు మరింత బలం చేకూరే అవకాశం ఉంది. మొ త్తం గా, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాం ట్‌లో ఐదో యూనిట్ ట్రయల్ రన్ సక్సెస్ కావడం తెలంగాణ విద్యు త్ రంగంలో ఆశాజనక పరిణా మంగా నిలిచింది. 4,000 మెగా వాట్ల విద్యుదుత్పత్తి లక్ష్య సాధ నపై అంచనాలను మరింత పెం చింది.

# నల్లగొండలో ఘోర రోడ్డు ప్రమాదం, ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

## పానగల్ రైల్వే బ్రిడ్జిపై కారు, బై క్ ఢీ, చికిత్స పొందుతూ యువకుడు మృతి

**ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్ :** నల్లగొండలోని పానగల్ రైల్వే బ్రి డ్జిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం ఒక కుటుంబం లో విషాదాన్ని నింపింది. కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రం గా గాయపడ్డారు. పానగల్‌కు చెందిన కొత్తపల్లి శ్రీ కాంత్ (41), తులస సాయికృష్ణ తో కలిసి బైక్‌పై నల్లగొండ వైపు వ స్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అదే సమయంలో నల్లగొండ నుం చి పానగల్ వైపు వెళ్తున్న కారు వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్ర మాదంలో శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని హై దరాబాద్‌లోని ఆసుపత్రికి తర లించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయప డిన సాయికృష్ణకు నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతుడు శ్రీకాం త్ నల్లగొండలోని ఓ ఫర్నిచర్ దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తు న్నాడు. ఆయనకు భార్య, పిల్ల లు ఉన్నారు. కుటుంబానికి అం డగా ఉన్న శ్రీకాంత్ మృతితో వా రి కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ ప్రమాదంపై నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నా రు.

# శాలిగౌరారం దసరా సంబరాలు



**శాలిగౌరారం :** శాలిగౌరారం గ్రామంలో దసరా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిన రావణాసుర దహనం ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుజ్జుల శేఖర్ బాబు, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామ ఐక్యతను చాటుతూ పండుగ ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత ధనంజయ్య, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్, ఉప సర్పంచ్ తాటిపాముల పాపరాములు, లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి బుడిగె శ్రీనివాసులు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు కల్లూరి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ గణేష్,వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ కీలక వ్యాఖ్య

## ప్రజల రక్షణలో ప్రాణాలర్పించిన వీరులకు ఘననివాళులు







**ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్ :** దేశ రక్షణలో, ప్రజల ప్రాణాలు, ఆస్తు ల పరిరక్షణలో విధి నిర్వహణ చే స్తూ ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని నల్లగొండ జి ల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎ స్పీ శరత్ చంద్ర పవార్ లు పేర్కొన్నారు. పోలీస్ అమరవీరు ల సంస్మరణ దినోత్సవం సంద ర్భంగా మంగళవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ని ర్వహించిన కార్యక్రమంలో అ మ రవీరులకు ఘనంగా నివాళుల ర్పించారు. అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు.

### ప్రజల భద్రతలో పోలీసుల పాత్ర కీలకం

ఈ సందర్భంగా కలెక్టర్ చంద్ర శే ఖర్ మాట్లాడుతూ ప్రజలు ప్ర శాంతమైన వాతావరణంలో జీ వించేలా శాంతిభద్రతలను కా పా డటంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఎన్నో సవా ళ్ల ను ఎదుర్కొంటూ పోలీసులు ని రంతరం ప్రజల రక్షణ కోసం పని చేస్తున్నారని తెలిపారు. విధి ని ర్వహణలో ప్రాణాలను సైతం లె క్కచేయకుండా అమరులైన పో లీసుల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, అం కి తభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమ ని కొనియాడారు. నేరాల నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవ గాహన కల్పించడం, మాదకద్ర వ్యాల నిర్మూలన వంటి కీలక రం గాల్లో పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అమర వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీ సుకుని యువత దేశభక్తి, క్రమశి క్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### విధి నిర్వహణే పవిత్ర కర్తవ్యం

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం కేవలం వృత్తి మాత్రమే కాదని, ప్ర జల పట్ల బాధ్యత, దేశం పట్ల అంకితభావంతో కూడిన పవిత్ర కర్తవ్యమని స్పష్టం చేశారు. 195 9 అక్టోబర్ 21న లడఖ్‌లోని హా ట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైని కుల దాడిలో ప్రాణాలు కోల్పో యిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. నల్లగొండ జిల్లాలో విధి నిర్వహ ణలో ఇప్పటివరకు 15 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రా ణత్యాగం చేశారని తెలిపారు. దే శవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వ హణలో 154 మంది పోలీస్ అ ధికారులు, సిబ్బంది అమరుల య్యారని పేర్కొన్నారు. ప్రజల ప్రా ణాలు, ఆస్తుల రక్షణతో పా టు శాంతిభద్రతల పరిరక్షణ కో సం ప్రాణాలర్పించిన వీరుల సే వలను ఎప్పటికీ మరువలేమ న్నారు. వారి త్యాగస్ఫూర్తితో ప్ర తి పోలీస్ అధికారి, సిబ్బంది ప్ర జలకు మరింత నిబద్ధతతో సేవ లందించాలని సూచించారు.

### అమరవీరుల కుటుంబాలకు గౌరవాభివందనం

అనంతరం దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీ రులందరికీ అధికారులు ఘనం గా నివాళులర్పించారు. అమర వీరుల కుటుంబ సభ్యులకు గౌ రవాభివందనాలు తెలియజేస్తూ, వారి త్యాగాలను సమాజం ఎల్ల ప్పుడూ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. ప్రజల భద్రత, స మాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒ క్కరూ బాధ్యతాయుతంగా పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ర మేష్, డీఎస్పీ కె. శివరాంరెడ్డి, ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఆ ర్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రామగిరి రామాలయంలో వైభవంగా విజయదశమి వేడుకలు

## ప్రత్యేక పూజలు, జమ్మి పూజ లలో మేయర్ బుర్రి చైతన్య శ్రీని వాస్ రెడ్డి దంపతులు





**ప్రజా దీవెన,నల్లగొండ టౌన్:** నల్లగొండ నగరంలోని రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాల యంలో విజయదశమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిం చారు. దసరా పర్వదినాన్ని పుర స్కరించుకుని ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. ప్రత్యేక పూజలు, జమ్మి పూజ కార్యక్రమాలతో ఆలయం లో పండుగ సందడి నెలకొంది. ఈ వేడుకల్లో నల్లగొండ మున్సిప ల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చై తన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. జమ్మి పూజ అనంత రం ఆలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా కొనసాగా యి. పండుగ సందర్భంగా భక్తు లు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించు కుని, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.

### చెడుపై మంచి విజయానికి ప్రతీ క విజయదశమి

ఈ సందర్భంగా మేయర్ బుర్రి చై తన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ చెడుపై మంచి సా ధించిన విజయానికి ప్రతీకగా వి జయదశమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పే ర్కొన్నారు. తెలంగాణ సంస్కృ తి, సంప్రదాయాలకు దసరా పం డుగ ప్రత్యేక గుర్తింపుగా నిలు స్తుందని తెలిపారు. హిందూ సం ప్రదాయంలో జమ్మి పూజకు విశే ష ప్రాధాన్యత ఉందని, తరతరా లుగా ఈ ఆచారాన్ని భక్తితో కొన సాగిస్తున్నారని వివరించారు. పండుగలు ప్రజల మధ్య సోదర భావం, ఐక్యతను పెంపొందించ డంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషి స్తాయని పేర్కొన్నారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒ క్కరి జీవితాల్లో సుఖసంతో షా లు, శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి ని తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్ల గొండ మున్సిపల్ కార్పొరేటర్ అ బ్బగోని కవిత రమేష్ గౌడ్, వేణు గోపాల్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి , పలువురు కార్పొరేటర్లు, బిజెపి రాష్ట్ర నాయకులు గోలి మధు సూదన్ రెడ్డి, ఆలయానికి వచ్చి న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

# ఇంట్లోకి దూసుకెళ్లిన కారు, తప్పిన పెను ప్రమాదం



**శాలిగౌరారం :** నల్లగొండ జిల్లా శాలిగౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని పావురాలగూడెం గ్రామంలో ప్రమాదం తప్పింది. చామల నరోత్తం రెడ్డి ఇంట్లోకి ఓ కారు అదుపుతప్పి దూసుకెళ్లింది. స్థానికుల వివరాల ప్రకారం శాలిగౌరారం మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన ఒక కారు ాీ 10ాె+ 1619 నంబర్ గల టాటా ఇండిగో కారు వేగంగా వచ్చి ఇంటి గోడను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం దెబ్బతినగా, ఇంటి గోడకు కూడా స్వల్ప నష్టం వాటిల్లింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న స్థానికులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలిసింది.

# దివ్యాంగులకు ఉపాధి పనుల కేటాయింపు



**ప్రజా దీవెన,కోదాడ :** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో బుధవారం వీవీజీ రామ్‌జీ పథకంలో భాగంగా దివ్యాంగులకు ఉపాధి పనులు కేటాయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య దివ్యాంగులు చేస్తున్న పనులను పరిశీలించి, వారికి ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా వికలాంగులకు ఉపాధి లభించడంతో పాటు ఆర్థికంగా తోడ్పాటు అందుతుందని సర్పంచ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకంలో భాగస్వాములై ఉపాధి పనుల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం పాల్గొన్నారు.

# ఆర్య సమాజంలో ఘనంగా ధ్వజారోహణ శోభాయాత్ర





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** విజ యదశమి మహోత్సవాన్ని పుర స్కరించుకుని షేర్ బంగ్లా ఆర్య సమాజం ఆవరణలో పర్వ య జ్ఞం, ఆయుధ పూజ కార్యక్రమా లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కా ర్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య, శ్రీనివాస్ రెడ్డి దంపతులు, శోభా యాత్ర ధ్వజాధికారి బండ భిక్షం రెడ్డి, లక్ష్మి దంపతులు, ఆర్య స మాజ్ చైర్మన్ బోయినపల్లి కృష్ణా రెడ్డి పాల్గొని యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయదశ మి పండుగ చెడుపై మంచి సా ధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో న డుస్తూ సత్యం, న్యాయం, ఐక్య తకు ప్రాధాన్యత ఇవ్వాలని అ న్నారు. ఇలాంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయా లను భావితరాలకు అందించ డంతో పాటు సమాజంలో ఆధ్యా త్మిక భావనను పెంపొందిస్తాయ ని పేర్కొన్నారు. అనంతరం నిర్వ హించిన ధ్వజారోహణ శోభా యాత్ర ఉత్సాహంగా సాగింది. కర్రసాము ప్రదర్శనలు, మేళతాళాలు, డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపు షేర్ బంగ్లా చౌరస్తా మీదుగా క్లాక్ టవర్ నుంచి ఆర్య సమాజ్‌కు చేరు కుం ది. ఈ కార్యక్రమంలో ఆర్య సమా జ్ కార్యవర్గ సభ్యులు కంది సూ ర్య నారాయణ, రామ్మోహన్, శం కరయ్య, లక్ష్మీ నర్సు, కోశాధికారి రవి ప్రసాద్ రావు, బండ వెంకట్ నరసింహారెడ్డి, యాట జయప్రద, భాస్కర్ రావు, సంజీవ తదితరు లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చైతన్యపురిలో విషాదం

### ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

### మూడు నెలల క్రితమే వివా హం

### అప్పుల భయంతో ప్రాణాలు తీసుకున్న ప్రవీణ్

**ప్రజా దీవెన, హైదరాబాద్:** ఆన్ లైన్ బెట్టింగ్ వ్యసనం ఓ యువ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జీవితాన్ని వి షాదాంతం చేసింది. హైదరాబాద్ లోని చైతన్యపురిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రవీణ్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీ వ్ర విషాదాన్ని నింపింది. మూడు నెలల క్రితమే వివాహ బంధం లో కి అడుగుపెట్టిన ప్రవీణ్.. అంత లోనే తనువు చాలించడం కు టుంబ సభ్యులను శోకసంద్రం లో ముంచింది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడుతూ అప్పులపాలైన ప్రవీణ్.. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల ఒత్తిడితో భయాందోళనకు గురైనట్లు స మాచారం. ఈ క్రమంలోనే ఆత్మ హత్యకు పాల్పడినట్లు, ఘటనా స్థలంలో లభించిన సూసైడ్ లెట ర్‌లో ఇందుకు సంబంధించిన వి వరాలు పేర్కొన్నట్లు తెలుస్తోంది. చేతికందిన వయసులో యువకు డు మృతి చెందడంతో కుటుం బంలో విషాదఛాయలు అలము కున్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అ లవాటుపడి అప్పుల ఊబిలో చి క్కుకోవడం ఎంతటి ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందో ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి వివ రాలు తెలియాల్సి ఉంది.

# అవినీతి అధికారులకు సుప్రీంకోర్టు షాక్

### 17A సెక్షన్ పై కీలక తీర్పు

### లంచం కేసుల్లో ప్రభుత్వ అను మతి పేరుతో తప్పించుకో వడానికి వీల్లేదు

### అవినీతి ఆరోపణలపై చట్ట ప్రకారం విచారణ తప్పనిసరి



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ:** అవినీతి నిరోధక చర్యలకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక తీర్పుపై చర్చ మొదలైంది. అవినీతి నిరో ధక చట్టంలోని సెక్షన్ 17A అన్ని కేసులకు ఒకే విధంగా వర్తించద ని, దాని పరిధి కేసు స్వభావం, ఆరోపణల ఆధారంగా నిర్ణయిం చాల్సి ఉంటుందని కోర్టు స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రభుత్వ అధికారులపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు, వా రు అధికారిక విధుల్లో భాగంగా తీసుకున్న నిర్ణయాలకు సంబం ధించి విచారణ ప్రారంభించడాని కి కొన్ని సందర్భాల్లో ముందస్తు అనుమతి అవసరమవుతుంది. అయితే, లంచం తీసుకున్నారనే ఆరోపణలపై ప్రతి సందర్భంలో నూ ఈ నిబంధనను రక్షణ కవ చంగా ఉ పయోగించలేరన్నది ఈ అంశంలో కీలకంగా మారింది.

### లంచం కేసుల్లో విచారణకు అ డ్డంకులు ఉండకూడదా?

సెక్షన్ 17A ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ అధికారిక విధు ల్లో భాగంగా తీసుకున్న నిర్ణయా లు లేదా చేసిన సిఫార్సులకు సం బంధించిన అవినీతి ఆరోపణల పై విచారణ ప్రారంభించే అంశా న్ని నియంత్రిస్తుంది. అయితే, లంచం డిమాండ్ చేయడం లేదా స్వీకరించడం వంటి ఆరోపణల్లో ఈ నిబంధన వర్తింపును కేసు వా స్తవాల ఆధారంగా పరిశీలించా ల్సి ఉ ంటుంది. ప్రభుత్వ అను మతి, శాఖాపరమైన విచారణ వంటి అంశాలను కారణంగా చూ పుతూ అవినీతి కేసుల్లో చట్టపర మైన చర్యలు నిలిచిపోకూడ ద న్న అంశం ఈ చర్చలో ప్రాధాన్యం సంతరించుకుంది.

### అవినీతి ఆరోపణలు ఎదు ర్కొం టే చట్టపరమైన ప్రక్రియ తప్పని సరి

లంచం తీసుకున్నారనే ఆరోప ణ లు ఎదుర్కొంటున్న ఉద్యోగులపై దర్యాప్తు, అభియోగాల నమో దు, న్యాయ విచారణ వంటి ప్రక్రి యలు వర్తించే చట్ట నిబంధనల ప్రకారం కొనసాగాల్సి ఉంటుంది. ఆరోపణలు ఎదుర్కొంటున్నంత మాత్రాన ఎవరినీ దోషిగా పరిగ ణించలేం. అదే సమయంలో, చ ట్టంలోని నిబంధనలను ఆధారం గా చేసుకుని విచారణ నుంచి స్వయంచాలకంగా మినహాయిం పు పొందే అవకాశం ఉందని భా వించకూడదు.

### అవినీతి నిరోధక చర్యలపై ప్రభా వం

ఈ తీర్పు పరిధి, దాని అమలు విధానం ప్రభుత్వ ఉద్యోగులపై నమోదయ్యే అవినీతి కేసుల ద ర్యాప్తు ప్రక్రియలో కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే, సెక్షన్ 17ఏపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లోని ఖచ్చితమైన ఆదేశాలు, అ వి ఏ రకమైన కేసులకు వర్తిస్తా యన్న అంశాలను అధికారిక తీ ర్పు పాఠ్యం ఆధారంగా నిర్ధారిం చాల్సి ఉంటుంది.

# ఫామ్ ల్యాండ్ అభివృద్ధితో పెట్టు బడిదారులకు కొత్త అవకాశాలు

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ఫామ్ ల్యాండ్ అభివృద్ధి ప్రాజెక్టు ల ద్వారా వ్యవసాయ భూముల ను అభివృద్ధి చేయడంతో పాటు, పెట్టుబడిదారులకు అనుకూల మైన అవకాశాలను కల్పించేందు కు కృషి చేయాలని మాజీ ఎ మ్మె ల్యే గాదరి కిషోర్ సూచించారు. ఫామ్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూముల అభి వృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, పెట్టు బడిదారులకు ప్రయోజనం చేకూ రేలా ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మారగోని భవాని గణేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రంజిత్ కుమార్, 38వ వార్డు ఇన్‌చార్జి అల్లి శివశంకర్, ఎస్వీపీ ప్రాజెక్టు సభ్యులు అశోక్, నరేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



# అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజా దీవెన, సైబరాబాద్ : దేశ భద్రత, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేశ్ పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఆయన ఘనంగా నివాళులర్పించారు. ముందుగా గౌరవ వందనం స్వీకరించి అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేశ్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. యూనిఫాం ధరించడం గౌరవమైతే, దాని గౌరవాన్ని కాపాడటం బాధ్యత అని, దేశం కోసం ప్రాణత్యాగం చేయడం అత్యున్నత త్యాగమని అన్నారు. అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని, ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉండే పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.



# ఏఐకేఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

### నవంబర్ 15 - 18 తీదీల్లో మహాసభలకు విస్తృత ఏర్పాట్లు

### 37 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో జాతీయ సభలు

### లక్ష మందితో భారీ బహిరంగ సభ!

### సాయుధ పోరాట స్ఫూర్తితో రైతు సభలు

### మోదీ రైతు వ్యతిరేక విధానాలపై సమరభేరి

### సభల్లో రైతు సంక్షేమానికి ఉద్యమ కార్యాచరణ!

### మీడియా సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్



**ప్రజా దీవెన, ఖమ్మం :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను నిర్వహించబోతున్నామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ వెల్లడించారు. నవంబర్ 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభల వివరాలను ఆయన బుధవారం ఖమ్మం లోని సుందరయ్య భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఖమ్మం జిల్లాలో 26వ మహాసభలు జరిగాయని, సుదీర్ఘ విరామం తర్వాత స్వతంత్ర తెలంగాణ గడ్డపై ఈ జాతీయ మహాసభలు జరగడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు . నవంబర్ 15న మహాసభల ప్రారంభం సందర్భంగా 15 వేల మంది రెడ్‌షర్ట్ వాలంటీర్లతో ప్రదర్శన, కవాతు నిర్వహిస్తున్నామని, అలాగే లక్ష మందికి పైగా రైతులతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతాంగం, ప్రజానీకం పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### మహాసభల్లో పోరాట కార్యాచరణ

నల్లగొండలో జరగబోయే జాతీయ మహాసభల్లో భారత వ్యవసాయ రంగం, రైతాంగ భవిష్యత్తుపై లోతైన చర్చలు జరిపి, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేసే కార్యాచరణను రూపొందిస్తామని పోతినేని సుదర్శన్ వెల్లడించారు. ముఖ్యంగా వృద్ధాప్యంలోకి వచ్చిన పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు జీవించడానికి ఎటువంటి ఆధారమూ లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారిని ఆదుకోవడానికి నెలకు రూ. 10,000 పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా చట్టబద్ధమైన "కనీస మద్దతు ధరల చట్టం" తీసుకురావాలని స్పష్టం చేశారు.

### 90 ఏళ్ల వీరోచిత పోరాటాల చరిత్ర

అఖిల భారత రైతు సంఘం ఆవిర్భవించి 90 సంవత్సరాలు పూర్తి కావస్తోందని, దేశ స్వాతంత్ర్యం, రైతాంగ హక్కులు, వ్యవసాయ రంగా పరిరక్షణ కోసం చారిత్రాత్మక ఉద్యమాలు నడిపిన ఘనత ఈ సంఘానికే దక్కుతుందని పోతినేని అన్నారు. దేశంలోని నిరంకుశ భూస్వామ్య వ్యవస్థకు, సంస్థానాల దోపిడీకి, నైజాం అణచివేతకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిందన్నారు. 1946వ సంవత్సరంలో "దున్నేవాడికే భూమి కావాలి", "వెట్టిచాకిరి రద్దు కావాలి" అనే డిమాండ్లతో రూపుదిద్దుకున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఈ ఏడాదితో 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 80వ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

### కార్పొరేట్ కొమ్ముకాసే ఒప్పందాలు రద్దు చేయాలి

కేంద్రంలో అధికారంలోకి రావడానికి ముందు నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన అనేక వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని పోతినేని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ మాటలన్నింటినీ తుంగలో తొక్కిందన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేస్తూ, కార్పొరేట్ శక్తులకు, బహుళజాతి కంపెనీలకు ధారాదత్తం చేసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందన్నారు.

### కనీస మద్దతు ధరల నిర్ణయంలో తీవ్ర అన్యాయం

దేశంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత తగ్గిపోవడమే కాకుండా పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించే పద్ధతి అన్యాయంగా ఉందనడానికి ప్రస్తుత పరిస్థితులే నిదర్శనమని సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న సాగు ఖర్చులను తగ్గించడంలోనూ, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలను నియంత్రించడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో, ఈ సంవత్సరం మొక్కజొన్న పంటకు కేవలం 10 రూపాయలు మాత్రమే పెంచడం రైతులను తీవ్రంగా మోసం చేయడమేనని ఎత్తిచూపారు. ఒకవైపు రైతులను ప్రత్యామ్నాయ పంటలు వేయాలని ప్రభుత్వం చెబుతూనే, మరోవైపు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించకుండా తీవ్ర అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రైతుల పాలిట మరణశాసనాలు

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన విద్యుత్ విధానం, విద్యుత్ సవరణ బిల్లులు దేశ రైతాంగం పాలిట మరణశాసనంగా మారాయని పోతినేని ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్, సరసమైన ధరలకు విద్యుత్ లభించే హక్కులను లాక్కొని, విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ రంగానికి అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనివల్ల వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రస్తుత వ్యవసాయ బీమా పథకాలు, చట్టాలలో కార్పొరేట్ కంపెనీలకు మేలు జరిగేలా మార్పులు చేస్తున్నారని, వీటన్నింటినీ తక్షణమే రద్దు చేసి రాష్ట్రాల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు సరైన భద్రత కల్పించేలా రైతు బీమా చట్టంలో సమూల మార్పులు చేసి మెరుగైన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తొలి టీ20 రసవత్తరం

## అలసటతో టీమిండియా.. సొంతగడ్డపై కివీస్ జోరు..

న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌కు భారత్ సిద్ధమైంది. అయితే, ఈసారి టీమిండియాకు ఎదురయ్యేది సాధారణ సవాల్ కాదు. వరుస ప్రయాణాలతో అలసట, కీలక ఆటగాళ్ల గైర్హాజరు, పేసర్లకు అనుకూలించే పరిస్థితులు.. ఇలా ఎన్నో సవాళ్లు భారత జట్టుకు ఎదురుచూస్తున్నాయి. మరోవైపు, సొంతగడ్డపై బలంగా కనిపిస్తున్న న్యూజిలాండ్ తొలి మ్యాచ్‌లోనే పైచేయి సాధించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం క్రైస్ట్‌చర్చ్‌లో జరగనున్న తొలి టీ20 ఆసక్తికరంగా మారింది. భారత జట్టుకు ఈ సిరీస్‌కు ముందు విశ్రాంతి తీసుకునే అవకాశం పెద్దగా లభించలేదు. అక్టోబర్ 3న జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన అనంతరం, అక్టోబర్ 6 నుంచే వెస్టిండీస్‌తో స్వదేశంలో టీ20 సిరీస్ ఆడింది. బెంగళూరులో అక్టోబర్ 17న జరగాల్సిన నిర్ణయాత్మక మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో ఆ సిరీస్ 2-2తో ముగిసింది. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు చేరుకున్న భారత జట్టుకు క్రైస్ట్‌చర్చ్‌లో ఒక్కటే ప్రాక్టీస్ సెషన్ లభించింది. ప్రయాణ అలసట నుంచి కోలుకోవడం ఆటగాళ్లకు కీలకం కానుంది. జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు దూరంగా ఉండటం భారత్‌కు ఎదురుదెబ్బ. టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు. హార్దిక్ మాత్రం మార్చిలో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. దీంతో బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ జట్టు కూర్పుపై మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. మరోవైపు, న్యూజిలాండ్ జట్టు ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఇటీవల భారత్‌లో టెస్టు, వన్డే సిరీస్‌లను గెలిచిన ఆ జట్టు.. ఈసారి తమ ప్రధాన ఆటగాళ్లలో ఎక్కువమందితో బరిలోకి దిగుతోంది. గాయాల కారణంగా మార్క్ చాప్‌మన్, రచిన్ రవీంద్ర అందుబాటులో లేకపోయినా, ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్, డెవాన్ కాన్వే వంటి ఆటగాళ్లతో టాప్ ఆర్డర్ బలంగా కనిపిస్తోంది. ముఖ్యంగా స్వదేశంలో అలెన్ దూకుడు భారత్ బౌలర్లకు పరీక్షగా మారొచ్చు. జాకబ్ డఫీ, మాట్ హెన్రీ, ఆడమ్ మిల్నే, లాకీ ఫెర్గూసన్ వంటి పేసర్లు న్యూజిలాండ్ బౌలింగ్‌కు అదనపు బలం. భారత తుది జట్టు ఎంపిక కూడా ఆసక్తికరంగా మారింది. ఆసియా వెలుపల స్పిన్ ఆల్‌రౌండర్ల ప్రభావం తగ్గే అవకాశం ఉండటంతో నమన్ ధీర్ స్థానంలో నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే ఇద్దరికీ అవకాశం కల్పించే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. తిరిగి జట్టులోకి వచ్చిన భువనేశ్వర్ కుమార్ ఆడే అవకాశం ఉంది. ఫిట్‌నెస్ సాధించిన వరుణ్ చక్రవర్తి స్థానంలో మూడో పేసర్‌గా ప్రిన్స్ యాదవ్‌ను తీసుకుంటారా



అన్నది చూడాలి.

క్రైస్ట్‌చర్చ్‌లో మ్యాచ్ ప్రారంభమయ్యే రాత్రి 8 గంటల సమయానికి చలి పెరిగే అవకాశం ఉంది. సీజన్ ప్రారంభంలో ఉండే తాజా పిచ్ పేసర్లకు సహకరించొచ్చు. రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం కూడా ఉండే అవకాశంతో టాస్ గెలిచిన జట్టు ఛేజింగ్‌కు మొగ్గు చూపవచ్చు. అయితే, గత రికార్డులు భారత్‌కు కొంత ఊరటనిస్తున్నాయి. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి రెండు ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లను భారత్ గెలుచుకుంది. 2020 జనవరి నుంచి ఇప్పటివరకు ఇరు జట్ల మధ్య పూర్తయిన 20 టీ20ల్లో 16 మ్యాచ్‌ల్లో టీమిండియాదే విజయం. వ్యక్తిగతంగా ఇషాన్ కిషన్‌పైనా అందరి దృష్టి ఉంది. ఈ క్యాలెండర్ ఏడాదిలో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా సూర్యకుమార్ యాదవ్ పేరిట ఉన్న 1,164 పరుగుల రికార్డును అధిగమించాలంటే ఇషాన్ మరో ఏడు పరుగులు చేయాలి. ప్రేక్షకులతో కిక్కిరిసే హాగ్లీ ఓవల్‌లో ఈ రికార్డు సాధిస్తాడా అన్నది ఆసక్తికరం. మ్యాచ్ వివరాలు: అక్టోబర్ 22, గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం. వేదిక క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్. టీవీలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానళ్లలో, ఆన్‌లైన్‌లో సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్‌లో ప్రత్యక్ష ప్రసారం చూడవచ్చు.

## టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ

**ఐపీఎల్ 2027 వరకు హార్దిక్ పాండ్యా దూరమేనా?**



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అభిమానులకు నిరాశ కలిగించే వార్త. అతడు మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టేందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని ఓ నివేదిక వెల్లడించింది. కాలి కండరాల లోపలి భాగంలో ఏర్పడిన స్ట్రెస్ గాయం నుంచి కోలుకుంటున్న హార్దిక్.. వచ్చే ఏడాది మార్చిలో ప్రారంభమయ్యే అవకాశం ఉన్న ఐపీఎల్ 2027 వరకు పోటీ క్రికెట్‌కు దూరంగా ఉండొచ్చని తెలిపింది. అయితే, అతడి పునరాగమనంపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం హార్దిక్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాస చికిత్స తీసుకుంటున్నాడు. 'దైనిక్ జాగరణ్' కథనం ప్రకారం.. అతడి వైద్య నివేదికలను గత వారం డాక్టర్ దిన్‌షా పార్దివాలా పరిశీలించారు. వైద్యుల సూచనల మేరకు దశలవారీగా ఫిట్‌నెస్ సాధించే కార్యక్రమాన్ని హార్దిక్ కొనసాగిస్తున్నాడు. పునరావాస ప్రణాళిక ప్రకారం మరో మూడు వారాల తర్వాత అతడు నెమ్మదిగా జాగింగ్ ప్రారంభించే అవకాశం ఉంది. ఆ తర్వాతి ఎనిమిది వారాల్లో పరుగెత్తే సమయాన్ని, తీవ్రతను క్రమంగా పెంచనున్నారు. గాయంపై మళ్లీ ఒత్తిడి పడకుండా స్ట్రెంత్ ట్రైనింగ్‌ను కూడా జాగ్రత్తగా పెంచుతున్నారు. పూర్తి స్థాయి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించడానికి ఎంత సమయం పడుతుందనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఈ పరిస్థితి కొనసాగితే డిసెంబర్ 13 నుంచి ప్రారంభం కానున్న శ్రీలంకతో వన్డేలు, టీ20ల సిరీస్‌కు హార్దిక్ దూరమయ్యే అవకాశం ఉంది. జనవరి 3 నుంచి జరగనున్న జింబాబ్వేతో వన్డే సిరీస్‌లోనూ ఆడకపోవచ్చని నివేదిక పేర్కొంది. ఇప్పటికే అతడు న్యూజిలాండ్ పర్యటనకు ఎంపిక కాలేదు. 2026లోనూ హార్దిక్ పలు సిరీస్‌లకు దూరమయ్యాడు. అతడు చివరిసారిగా ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరఫున మే నెలలో మ్యాచ్ ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో చివరిసారిగా మార్చిలో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో కనిపించాడు. హార్దిక్ త్వరగా కోలుకోవడం టీమిండియాకు కీలకం కానుంది.

## ఐపీఎల్ రికార్డుల వీరుడు.. ఇక ఢిల్లీ స్పిన్నర్లకు గురువు

భారత మాజీ లెగ్ స్పిన్నర్, ఐపీఎల్ రికార్డుల వీరుడు అమిత్ మిశ్రా తన క్రికెట్ ప్రస్థానంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడు. రాబోయే 2027 ఐపీఎల్ సీజన్‌కు గాను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా అతడు నియమితులయ్యాడు. విశేషమేమిటంటే.. 2008లో తన ఐపీఎల్ ప్రయాణాన్ని ఏ జట్టుతో అయితే ప్రారంభించాడో, అదే జట్టుతో ఇప్పుడు కోచింగ్ కెరీర్‌ను మొదలుపెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ నియామకంపై అమిత్ మిశ్రా సంతోషం వ్యక్తం చేశాడు. "ఢిల్లీ దిల్ వాలోం కీ హై (ఢిల్లీది పెద్ద మనసు). నేను తొలిసారి ఐపీఎల్ ఆడినప్పుడు ఢిల్లీ జట్టులో భాగమయ్యాను. ఇప్పుడు నా కోచింగ్ కెరీర్‌ను కూడా ఢిల్లీతోనే ప్రారంభిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఢిల్లీ నా గుండెచప్పుడు. ఎన్నో ఏళ్లుగా ఢిల్లీ అభిమానులు ఎదురుచూస్తున్న ఆనందాన్ని, విజయాన్ని వారికి అందించడానికి గట్టిగా ప్రయత్నిస్తాం" అని ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక వీడియోలో మిశ్రా పేర్కొన్నాడు. 43 ఏళ్ల అమిత్ మిశ్రా 2025 సెప్టెంబర్‌లో అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఐపీఎల్‌లో కోచింగ్ బాధ్యతలు చేపట్టడం అతనికి ఇదే తొలిసారి. తన ఫ్లైటెడ్, స్లో లెగ్ బ్రేక్‌లతో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన మిశ్రాకు ఐపీఎల్‌లో అద్భుతమైన రికార్డు ఉంది. ఈ లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు (2008, 2011, 2013) సాధించిన ఏకైక బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. 2008 నుంచి




2024 వరకు ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ (గతంలో డేర్‌డెవిల్స్), డెక్కన్ ఛార్జర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 162 మ్యాచ్‌లలో 7.37 ఎకానమీ రేటుతో 174 వికెట్లు పడగొట్టాడు. గత కొన్ని సీజన్లుగా పేలవ ప్రదర్శనతో నిరాశపరుస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్, జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసే పనిలో పడింది. గత సీజన్‌లో ఆరో స్థానంలో నిలిచిన ఈ జట్టు ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ గెలవలేదు. ఈ క్రమంలోనే భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీని కొత్త హెడ్ కోచ్‌గా నియమించింది. వీరితో పాటు ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా చమిందా వాస్, అసిస్టెంట్ కమ్ బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్ సింగ్ కూడా జట్టుతో చేరారు. ఇటీవల ఏరోసిటీలో జరిగిన ఫ్రాంచైజీ ట్రయల్స్‌లో మిశ్రా, వాస్, యువరాజ్ పాల్గొన్నట్లు సెప్టెంబర్ 14న 'ఐఏఎన్ఎస్' తన కథనంలో వెల్లడించింది.

ఫ్రాంచైజీ సహ యజమానులైన జీఎంఆర్ స్పోర్ట్స్, జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం... రెండేళ్లకోసారి యాజమాన్య బాధ్యతలు మారుతుండటంతో ఈ భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కోచింగ్ సిబ్బందితో పాటు ఆటగాళ్ల విషయంలోనూ ఢిల్లీ క్యాపిటల్స్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ట్రేడింగ్ విండోలో లెఫ్ట్ ఆర్మ్ పేసర్ టి. నటరాజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇచ్చి, యువ లెగ్ స్పిన్నర్ జీషన్ అన్సారీని తీసుకుంది. అంతకుముందు స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌కు బదిలీ చేసి, తమ కీలక ఆటగాడైన రిషభ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తీసుకురావడం గమనార్హం. కొత్త కోచింగ్ బృందం, కీలక ఆటగాళ్ల చేరికతో రాబోయే సీజన్‌లో ఎలాగైనా టైటిల్ గెలవాలని ఢిల్లీ పట్టుదలగా ఉంది.

## మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్..



భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఎట్టకేలకు తనదైన శైలిలో ఫామ్‌లోకి వచ్చింది. సుదీర్ఘకాలంగా పరుగుల కోసం ఇబ్బంది పడుతున్న ఆమె, నిన్న జింబాబ్వేతో జరిగిన మూడో టీ20లో విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగింది. కేవలం 41 బంతుల్లోనే 10 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో అజేయంగా 91 పరుగులు సాధించింది. అయితే, ఈ అద్భుత ఇన్నింగ్స్ అనంతరం ఆమె తన భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయింది. మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. గత 10 అంతర్జాతీయ మ్యాచ్‌లుగా హర్మన్‌ప్రీత్ ఒక్క అర్ధశతకం కూడా నమోదు చేయలేకపోయింది. ఇటీవలే ముగిసిన ఆసియా కప్, ఆసియా క్రీడల్లో భారత జట్టు స్వర్ణాలు గెలిచినప్పటికీ, కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత ఆమె వ్యక్తిగత ప్రదర్శన నిరాశపరిచింది. ఈ నేపథ్యంలో జింబాబ్వేపై ఆడిన ఈ ఇన్నింగ్స్ ఆమెకు ఎంతో ఉపశమనాన్నిచ్చింది. ఇన్నింగ్స్ విరామ సమయంలో బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన ఆమె.. "చాలా సంతోషంగా ఉంది. క్రీజులో సమయం గడపడాన్ని, నా బ్యాటింగ్‌ను ఆస్వాదించాలనుకున్నాను" అని తెలిపింది. అనంతరం భారత జట్టు మాజీ కోచ్ డబ్ల్యూవీ రామన్‌తో మాట్లాడుతూ హర్మన్‌ప్రీత్ ఒక్కసారిగా భావోద్వేగానికి గురైంది. కన్నీళ్లు ఆపుకోలేకపోయింది. "ఈ ఘనతలో మీకు కూడా భాగం ఉంది. జట్టులోకి రాగానే, 'నీకు నచ్చినట్లు ఆడు' అని మీరు చెప్పారు. నేను అదే చేశాను. ఆ మాటలకు ధన్యవాదాలు" అంటూ రామన్ ప్రోత్సాహాన్ని గుర్తుచేసుకుంది. ఈ సందర్భంగా తన పునరాగమనం వెనుక ఉన్న శ్రమను కూడా ఆమె పంచుకుంది. "ఆసియా క్రీడల తర్వాత నెట్స్‌లో చాలా సమయం గడిపాను. నా బ్యాటింగ్‌పై ఎంతో శ్రమించిన నా కోచ్ హిమాన్షు భయ్యాకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పాలి. ఈ రోజు నేను ఆడిన ఆటంతా ఆయన చలవే" అని హర్మన్‌ప్రీత్ పేర్కొంది. మొత్తానికి ఈ ఇన్నింగ్స్‌తో హర్మన్‌ప్రీత్ కౌర్ తిరిగి ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్ అభిమానులకు సంతోషాన్నిచ్చే విషయం.

## నా ఆరాధ్య దైవం సచిన్.. అతని టెక్నిక్‌ను అనుకరిస్తా..

**అందుకే సక్సెస్ అయ్యా: సఫారీ కెప్టెన్ బవుమా**



దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా తన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శనతో జట్టును ఆదుకున్నాడు. ఆస్ట్రేలియాతో సెయింట్ జార్జ్ పార్క్‌లో జరుగుతున్న రెండో టెస్టులో విపత్కర పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చి అద్భుతమైన సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఏకంగా 179 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్ అనంతరం తన బ్యాటింగ్ టెక్నిక్‌పై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రభావం ఎంతో ఉందని బవుమా వెల్లడించడం విశేషం. ఈ మ్యాచ్‌లో టాప్ ఆర్డర్ కుప్పకూలిన దశలో బవుమా బ్యాటింగ్‌కు వచ్చాడు. దాదాపు తొమ్మిది గంటలకు పైగా క్రీజులో పాతుకుపోయి ఆస్ట్రేలియా బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పుతూ జట్టును పటిష్ఠ స్థితికి చేర్చాడు. ముఖ్యంగా ఎనిమిదో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నెలకొల్పి జట్టు స్కోరును 425/9 వద్ద డిక్లేర్ చేసేలా చేశాడు. ఆట ముగిసిన తర్వాత బవుమా మాట్లాడుతూ.. తన బ్యాటింగ్ శైలిని సచిన్ టెండూల్కర్ టెక్నిక్‌తో పోల్చుకున్నాడు. "నా బ్యాటింగ్ టెక్నిక్‌ను ఆయనలాగే మార్చుకోవడానికి ప్రయత్నిస్తాను. నేను పొడగరిని కాదు కాబట్టి, ఫుట్‌వర్క్‌లో పెద్దగా అడుగులు వేయలేను. అందుకే నా కదలికల్లో చాలా సమర్థవంతంగా ఉండటానికి ప్రయత్నిస్తాను. బంతిని వీలైనంత వరకు శరీరానికి దగ్గరగా ఆడేందుకు చూస్తాను. ఈ విషయంలో సచిన్ నాకు స్ఫూర్తి" అని బవుమా వివరించాడు. ఆస్ట్రేలియా వంటి బలమైన బౌలింగ్ లైనప్‌పై, సవాలు విసురుతున్న పరిస్థితుల్లో ఈ ఇన్నింగ్స్ ఆడటం చాలా సంతృప్తినిచ్చిందని, ఇది తన కెరీర్‌లోని అత్యుత్తమ ప్రదర్శనలలో ఒకటని బవుమా పేర్కొన్నాడు. కష్టాల్లో ఉన్న జట్టును ఆదుకోవడంతో పాటు సచిన్‌ను స్ఫూర్తిగా తీసుకున్నానని చెప్పడం భారత క్రీడాభిమానులను ఆకట్టుకుంటోంది.



## లేటెస్ట్ గ్లామర్ లుక్ తో సెగలు పుట్టిస్తున్న తృప్తి.. ఫొటోస్ వైరల్!

బాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ తృప్తి దిమ్రీ తన గ్లామరస్ లుక్స్‌తో గ్లోబల్ స్టేజ్‌పై మరోసారి అందరినీ ఆశ్చర్యపరిచారు. లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ప్రపంచ ప్రఖ్యాత 'విక్టోరియాస్ సీక్రెట్ ఫ్యాషన్ షో 2026'లో ఆమె మెరిసిపోతూ అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నారు. బ్లాక్ లెస్ కార్సెట్ టాప్, సీక్వెన్డ్ జాకెట్, షీర్ ఎంబెల్లిష్డ్ స్కర్ట్‌లో ఆమె చాలా స్టైలిష్‌గా కనిపిస్తూ అందాల ఆరబోతతో సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తున్నారు. ఈ ఈవెంట్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విశేషాలు ఇప్పుడు చూద్దాం..

లాస్ ఏంజెల్స్‌లోని ఈ గ్లామరస్ ఈవెంట్‌లో విలాసవంతమైన నల్లటి లగ్జరీ కార్ పక్కన ఎంతో అందంగా ఫోజులిచ్చిన తృప్తి దిమ్రీ, తన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. "దేవతల నగరంగా పిలిచే ఈ సిటీలో.. నేను నిజంగానే కొందరిని కలిశాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. ఇక విక్టోరియాస్ సీక్రెట్ ఇండియాకు తొలి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న ఆమె, ఈ ఫ్యాషన్ షోకు వరుసగా రెండో ఏడాది హాజరై గ్లోబల్ వేదికపై భారతదేశం తరఫున సరికొత్త ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

'యానిమల్' చిత్రంలో జోయా పాత్రతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న తృప్తి, ఆ తర్వాత కెరీర్‌లో వెనుదిరిగి చూడలేదు. 'బ్యాడ్ న్యూస్', 'విక్కీ విద్యా కా వో వాలా వీడియో', 'భూల్ భులైయా 3' వంటి చిత్రాలతో దూసుకెళ్లిన ఆమె, ఆ తర్వాత 'ధడక్ 2', 'ఓ'మినియో', 'మా బెహన్' వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. ఇక ప్రస్తుతం కెరీర్‌లో అద్భుతమైన విజయాలను అందుకుంటూ బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా తన హవాను కొనసాగిస్తున్నారు.



## పెళ్లి దాకా ఆగిన ప్రపోజల్

ప్రేమించి పెళ్లి చేసుకున్న తర్వాత కూడా ప్రపోజ్ చేయడం ఏంటని అనిపించొచ్చు. కానీ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న లవ్ స్టోరీలో సరిగ్గా ఇలాంటి ట్విస్ట్ ఉంది. పెళ్లికి రెండు నెలల ముందే రష్మికకు ఓ స్పెషల్ సర్‌ప్రైజ్ ఇవ్వాలని విజయ్ ప్లాన్ చేశారట. చివరి నిమిషంలో అది కాస్తా ఆగిపోయింది. అసలు ఆ ప్లాన్ ఎందుకు వర్కౌట్ కాలేదో లేటెస్ట్ గా 'కాఫీ విత్ కరణ్' షోలో విజయ్ బయటపెట్టారు. విజయ్, రష్మిక ప్రేమ వ్యవహారం చాలా కాలం పాటు సీక్రెట్‌గానే సాగింది. ఇద్దరూ కలిసి బయట కనిపించినా రిలేషన్‌షిప్ గురించి పెద్దగా మాట్లాడేవారు కాదు. చివరకు ఈ ఏడాది ఫిబ్రవరిలో పెళ్లితో ఒక్కటయ్యారు. అయితే పెళ్లికి ముందే తనను పెళ్లి చేసుకోమని రష్మిక చాలాసార్లు అడిగినట్లు విజయ్ సరదాగా చెప్పుకొచ్చారు. దాదాపు ఏడాది పాటు ఆమె నుంచి అదే ప్రశ్న ఎదురైందట. కానీ విజయ్ మాత్రం తనదైన స్టైల్‌లో స్పందించేవారట. ఇక అసలు ప్రపోజల్ కథలోకి వస్తే.. గత డిసెంబర్‌లో ఇద్దరూ ఇటలీకి వెళ్లారు. అక్కడే రష్మికకు రింగ్ ఇచ్చి ప్రపోజ్ చేయాలని విజయ్ అనుకున్నారు. అయితే ఎంత వెతికినా తనకు నచ్చిన ఉంగరం దొరకలేదట. దీంతో ఎంతో ప్లాన్ చేసుకున్న ఆ స్పెషల్ మూమెంట్‌ను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా ఇలాంటి రొమాంటిక్ సర్‌ప్రైజ్‌లు ఇచ్చే అలవాటు తనకు లేకపోయినా, రష్మిక కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలని భావించారట. చివరకు పెళ్లి వేడుకలే ఆ ప్రపోజల్‌కు వేదికయ్యాయి. ఉదయ్‌పూర్‌లో జరిగిన సంగీత్ కార్యక్రమం ముగిసిన తర్వాత విజయ్ తన స్నేహితులందరినీ ఒకచోటికి పిలిచారు. అందరి ముందు మోకాలిపై కూర్చుని రష్మికకు ఉంగరం ఇచ్చి పెళ్లి ప్రపోజల్ చేశారు. అప్పటికే పెళ్లి ఏర్పాట్లన్నీ జరుగుతున్నా, ఆమె జీవితంలో గుర్తుండిపోయేలా ఈ మూమెంట్‌ను ప్లాన్ చేశారు. రష్మికకు అలాంటి ప్రత్యేకమైన అనుభూతి మిస్ కాకూడదనే ఉద్దేశంతోనే ఇలా చేసినట్లు విజయ్ వివరించారు. ఇదే షోలో తమ పెళ్లికి సంబంధించిన మరో ఆసక్తికరమైన విషయం కూడా పంచుకున్నారు. ఉదయ్‌పూర్ వేడుకల్లో అతిథుల ఫోన్ల వాడకంపై ఆంక్షలు పెట్టారట. అందరూ ఫొటోలు, వీడియోలు తీయడంలో బిజీగా ఉండకుండా పెళ్లిని ఎంజాయ్ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే పెళ్లికి ముందు రష్మికకు ఇచ్చిన ఉంగరం గురించి వచ్చిన సందేహాలకు కూడా ఇద్దరూ సమాధానమిచ్చారు. తమ అసలు ఎంగేజ్‌మెంట్ రింగ్స్‌ను షోలో చూపించారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాలతో ప్రేక్షకులను మెప్పించిన ఈ జంట ఇప్పుడు మళ్లీ 'రణబాలి' సినిమాలో జంటగా నటించారు. పెళ్లి తర్వాత ఇద్దరూ కలిసి 'కాఫీ విత్ కరణ్' తొమ్మిదో సీజన్‌లో పాల్గొనడం హైలెట్ అయ్యింది.



## టాలీవుడ్ కి కాజల్ రిటైర్మెంట్ ఇచ్చేసినట్లే?



టాలీవుడ్‌లో దశాబ్దానికి పైగా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వెలుగొంది.. చందమామ గా కుర్రకారు హృదయాలను కొల్లగొట్టిన కాజల్ అగర్వాల్ కెరీర్ ఎలా సాగుతుందన్నది తెలిసిందే. ఒకప్పుడు స్టార్ హీరోల సరసన వరుస బ్లాక్‌బస్టర్లతో ఇండస్ట్రీని ఏలిన భామకు ఇక్కడ అవకాశాలు పూర్తిగా మందగించాయి. దీంతో టాలీవుడ్‌కు కాజల్ దాదాపు రిటైర్మెంట్ ప్రకటించినట్లేనని.. ఇకపై నేరుగా తెలుగు సినిమాలు చేసే అవకాశాలు లేనట్లేనని ఫిలింనగర్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాజల్ చివరిసారిగా టాలీవుడ్‌లో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ -కన్నప్ప- చిత్రంలో పార్వతీ దేవి పాత్రలో ప్రత్యేక కామియోలో నటించింది. ఆ ప్రాజెక్ట్ కంటే ముందే అమ్మడికి తెలుగులో ప్రధాన కథానాయికగా అవకాశాలు తగ్గు ముఖం పట్టాయి. పెళ్లి .. మాతృత్వం తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినా? యంగ్ హీరోల సినిమాల్లో నవతరం భామల జోరు పెరగడం.. సీనియర్ హీరోల సరసన కూడా కొత్త కాంబినేషన్ల వైపే మేకర్స్ మొగ్గు చూపడంతో కాజల్‌కు టాలీవుడ్ అవకాశాలు దూరమయ్యాయి. అయితే తెలుగు ఛాన్సులు లేకపోయినా? కాజల్ కెరీర్ మాత్రం ఆగిపోలేదు. హిందీ ఇండస్ట్రీలో అడపా దడపా సినిమాలు చేస్తూ ఉనికిని చాటుకుంటోంది. బాలీవుడ్‌లో ప్రయోగాత్మక పాత్రలు .. ప్రత్యేక పాత్రలపై దృష్టి పెట్టిన ఈ భామ అక్కడ లభించే ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకుంటూ నటన కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న నితేష్ తివారీ మైథలాజికల్ వండర్ -రామాయణ- లో కాజల్ అగర్వాల్ నటిస్తోంది. రాకింగ్ స్టార్ యశ్ పోషిస్తున్న రావణాసురుడి పాత్రకు జోడీగా మండోదరి దేవి పాత్రలో కాజల్ కనిపించనుంది. ఈ గ్లోబల్ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర దక్కడం ఆమె కెరీర్‌కు మళ్లీ బిగ్ బూస్ట్ ఇస్తుందన్నది కాదనలేని నిజం.

## వింటేజ్ లుక్‌తో మతి చెడగొట్టిన రకుల్

నటి రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన పోస్ట్ సినీ వర్గాల్లో, అభిమానులలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. చాలా కాలం తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొనే అవకాశం తనకు దక్కిందని.. ఆ అనుభూతి ఎంతో మధురంగా ఉందని రకుల్ పేర్కొన్నారు. -టీమ్ రామాయణ-తో కలిసి ప్రచార వేదికపై పాల్గొన్న ఆ ప్రత్యేక సాయంత్రం తనకెంతో ఉత్సాహాన్నిచ్చిందని.. తెలుగు ప్రేక్షకులు సినిమాపై చూపించే ప్రేమను ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు. ఈ పోస్ట్‌లో తన తదుపరి భారీ పౌరాణిక చిత్రం -రామాయణ- గురించిన విశేషాలను షేర్ చేస్తూ అభిమానులతో భావోద్వేగాలను షేర్ చేసుకున్నారు.

ఈ చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ అత్యంత ప్రాధాన్యత కలిగిన -శూర్పణఖ- పాత్రలో కనిపించనున్నారు. రామాయణ కథాంశంలో ఎంతో కీలకమైన ఈ పౌరాణిక పాత్రలో గొప్ప అభినయాన్ని ప్రదర్శించడానికి సిద్ధమవుతున్నారు. ఈ పాత్రకు సంబంధించిన లుక్, వీడియో సోషల్ మీడియాలో విడుదల కాగా.. అందులో రకుల్ అద్భుతమైన అప్పియరెన్స్, నేపథ్య సంగీతం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. భారతీయ చలనచిత్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత భారీ హంగులతో ఈ చిత్రం తెరకెక్కుతోందని రకుల్ తెలిపారు. సోషల్ మీడియాలో రకుల్ పోస్ట్‌కు అభిమానుల నుంచి విపరీతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా తనను -వింటేజ్ లుక్-లో చూసి అభిమానులు ఫిదా అయిపోయారు. చెవులకు జుంకాలు.. డిజైనర్ ఫ్రాక్ లో రకుల్ మెరిసిపోయింది. రకుల్ అందాన్ని, అంకితభావాన్ని కొనియాడుతూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. శూర్పణఖ లాంటి శక్తివంతమైన పాత్రలో రకుల్ ఏ విధంగా అదరగొట్టబోతున్నారో చూడాలని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. తాజా పోస్ట్‌లోని సాంగ్ సెలక్షన్, తన ఎగ్జోటిక్ లుక్ ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచేశాయి.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA